https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 28 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం,అక్టోబర్,27, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

అడవిలో చెట్లు లేకున్నా అడ్డంకులా?

అధికారులపై సీతక్క ఫైర్!

- ఆసిఫాబాద్‌లో రూ.120 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం- అటవీ అధికారుల తీరుపై మంత్రి సీతక్క ఆగ్రహం - తాగునీటి బోర్లు, రహదారుల పనులు ఆపడం ఏంటని ప్రశ్న - గిరిజనుల అభివృద్ధికి మానవతాదృక్పథంతో పనిచేయాలని సూచన



కొమురం భీమ్ ఆసిఫాబాద్ : ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రూ. 120 కోట్ల విలువైన పలుఅభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి.. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని పునరుద్ఘాటించారు. రాజకీయాలకు అతీతంగా, అధికార ప్రతిపక్షాలనే తేడాలు లేకుండా ప్రజల సంక్షేమం కోసమే అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివాసీల శ్రేయస్సు కోసం నిష్పాక్షికంగా, మంచి మనస్సుతో పనిచేసే అధికారులను గిరిజనులు తమ గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్రంలో గుడిసె అనేది లేకుండా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన కల అని, ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రయోజనకరమైన సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి చేరేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని, అధికారుల పనితీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఉండాలని సూచించారు. ఇదే వేదికపై అటవీ శాఖ అధికారుల పనితీరుపై మంత్రి సీతక్క అత్యంత ఘాటుగా స్పందించారు.

గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అటవీ నిబంధనల పేరుతో కొందరు అధికారులు అడ్డంకులు సృష్టించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పేదోళ్ల అభివృద్ధికి నిబంధనలు అడ్డుచెప్పి పనులను నిలిపివేస్తే అలాంటి అధికారులను ప్రజలు ఫుల్స్ అంటారని మండిపడ్డారు. తాగడానికి మంచి నీళ్ల బోర్లు వేస్తుంటే కూడా నిలిపివేయించడం ఏంటని ప్రశ్నించారు. చెట్లు లేని చోట కూడా అడవి ఉందనే సాకుతో రహదారుల నిర్మాణాలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు.

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..

తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు



హైదరాబాద్,అక్టోబర్,24: ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. ‘మోదీ కా బాప్ భీ జాయేగా’ (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం



హైదరాబాద్, అక్టోబరు 26 : హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు. నిందితురాలి ఇంట్లో 41 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి మొత్తం 179.1 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. 66 మందికి వైద్య పరీక్షలు జరపగా.. ఈ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్‌గా ధ్రువీకరించారు. గంజాయి వినియోగదారుల్లో ముగ్గురు బాలురని, మరో 65 మందిని పునరావాస కేంద్రాలకు ఈగల్ అధికారులు తరలించారు. అలాగే, గాంధీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు 45 మందిని, ఆమనగల్ కేంద్రానికి 15 మంది, కొత్తూరు కేంద్రానికి ఐదుగురిని తరలించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు పరారీలోఉన్నట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల పాత్రపై ఈగల్ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలు షేక్ జాతెన్ బీపై గతంలో మరో ఏడు కేసులు ఉన్నట్లుగుర్తించారు.అలాగే,గచ్చిబౌలిలో తెలంగాణ టాస్క్‌ఫోర్స్ టీమ్ తనిఖీలు చేసిడ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఖాజాగూడా సర్వీస్ రోడ్డులో డ్రగ్స్ విక్రయిస్తుండగా ఫొటోగ్రాఫర్ ఏ. సాయిరామ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు సాయిరామ్ నుంచి 4.45 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

తిరుపతిలో డిసెంబర్ 4 నుంచి 6 వరకు

డీజీపీ, ఐజీల జాతీయ సదస్సు..

హాజరుకానున్న మోదీ, అమిత్ షా



అమరావతి,అక్టోబర్,26: దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించే వార్షిక సదస్సు ఈసారి తిరుపతిలో జరగనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలతో పాటు కేంద్ర పోలీస్ సంస్థల అధిపతులు పాల్గొనే ఈ జాతీయ స్థాయి సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. డిసెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో ఈ సదస్సు జరగనుంది. ఈ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా దేశంలోని పోలీసు ఉన్నతాధికారులంద రూహాజరవుతున్నందున, భద్రత, వసతి, రవాణా తదితర అంశాల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలనుసమన్వయంతో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, అదనపు డీజీపీ మధుసూదన్ రెడ్డి, జీఏడీ ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు, ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటా, ఎస్ఐబీ డిప్యూటీ డైరెక్టర్ అంబిక తదితరులు పాల్గొన్నారు. అలాగే,తిరుపతి కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎస్పీతో పాటు ఇతర అధికారులు వర్చువల్ విధానంలో పాలుపంచుకున్నారు.

ఏపీ తీరానికి అర్నబ్ తుపాను ముప్పు..

తెలంగాణ సహా 9 రాష్ట్రాల్లో భారీ వర్షాలు..!



న్యూఢిల్లీ,అక్టోబర్,26: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వేగంగా బలపడి ‘అర్నబ్’తుపానుగా మారింది. ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయ దిశలో సుమారు 650 కిలోమీటర్లు, కాకినాడకు 730 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 830 కిలోమీటర్లు, బాపట్లకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. గంటకు సుమారు 15 కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తుందని పేర్కొంది. పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ సహా తూర్పు, మధ్య భారతంలోని పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. మంగళవారం నాటికి అర్నబ్ తుపాను తీవ్ర తుపానుగా మారి, ఆ తర్వాత అతి తీవ్ర తుపాను స్థాయికి చేరుకోవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్-యానాం తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115-125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా.. అప్పుడప్పుడు గాలి వేగం 140 కిలోమీటర్లకు చేరవచ్చని తెలిపారు. తుపాను ప్రభావంతో తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముంది. మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజలు వాతావరణ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తుపాను నేపథ్యంలో ఈ మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. తుపాను మరింత బలపడుతున్నందున ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

నర్మదా నది తీరంలో వేలాది ఓటర్ ఐడీ కార్డులు..



భోపాల్, అక్టోబర్ 26: మధ్యప్రదేశ్‌లోని నర్మదా నది తీరంలో వేలాది ఓటర్ ఐడీ కార్డులు లభించడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. ఖర్గోన్ జిల్లా పరిధిలోని మండ్లేశ్వర్ ఘాట్ వద్ద ఈ ఓటర్ కార్డులు కుప్పలుగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. వీటిలో అత్యధిక కార్డులు ఇండోర్‌లోని ‘రౌ’ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్లవిగా తెలుస్తోంది. నది వద్ద ఓటర్ కార్డులు అలా చెల్లాచెదురుగా పడి ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే స్పందించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిస్స్వార్థ సేవా సమితి సభ్యులు మండ్లేశ్వర్ వద్ద నర్మదా ఘాట్‌ను శుభ్రం చేస్తున్న సమయంలో ఈ ఓటర్ కార్డులను గమనించి అధికారులకు సమాచారం అందించారు. దీంతో మహేశ్వర్ ఎస్‌డిఎమ్ పూర్వా మండ్లోయ్ ఆదేశాల మేరకు తహసీల్దార్ బృందం అక్కడికి చేరుకుని కార్డులను రికవరీ చేసి అధికారికంగా పంచనామా నిర్వహించారు. స్వాధీనం చేసుకున్న కార్డుల సంఖ్య, అవి ఎవరివనే వివరాలను సేకరిస్తున్నామని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌డిఎమ్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించినట్లు మండ్లేశ్వర్ పోలీస్ అధికారి శ్వేతా శుక్లా తెలిపారు. మరోవైపు ఈ ఘటన స్థానికంగా పెద్ద రాజకీయ దుమారమే రేపింది. నర్మదా తీరంలో భారీ సంఖ్యలో ఓటర్ కార్డులు పడి ఉండటం వెనుక ఓట్ల దొంగతనం, ఎన్నికల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు మండ్లేశ్వర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు.

రాష్ట్రపతి భవన్ సమీపంలో అగ్నిప్రమాదం కలకలం..



న్యూఢిల్లీ,అక్టోబర్,26: దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత కీలకమైన వీఐపీ ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. రాష్ట్రపతి భవన్ సమీపంలోని నార్త్ బ్లాక్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ వెంటనే అప్రమత్తమై, ఆరు అగ్నిమాపక వాహనాలను ఘటనాస్థలికి పంపించింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించిన తర్వాతే ప్రమాద తీవ్రతపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా?

భవనానికి ఎంత మేరకు నష్టం వాటిల్లింది? అనే వివరాలు కూడా వెల్లడికావాల్సి ఉంది.రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవరా ఈ ఘటనకు సంబంధించిన విషయాన్ని సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పంచుకున్నారు. పార్లమెం ట్‌కు వెళ్తున్న సమయంలో నార్త్ బ్లాక్ వెనుక భాగం నుంచి దట్టమైన పొగలు పైకి ఎగసిపడటం చూశానని పేర్కొన్నారు. అక్కడ అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నట్లు చెబుతూ, అందరూ సురక్షితంగా ఉండాలని, అత్యవసర సేవలు వేగంగా స్పందించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొగలు కనిపిస్తున్న ఫొటోను కూడా షేర్ చేశారు.

ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం: ఉపరాష్ట్రపతి

- విజయవాడలో ఎన్టీఆర్ వర్సిటీ 40వ వార్షికోత్సవం - ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ -విద్యా, వైద్య రంగాలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ఉపరాష్ట్రపతి



అమరావతి,అక్టోబర్,26: భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా,వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి దివంగత ఎన్టీ రామారావు అందించిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలోనే తొలి హెల్త్ యూనివర్సిటీని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ప్రశంసనీయమని అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించిన ఆయన మానవతా దృక్పథాన్ని గుర్తుచేశారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని రాధాకృష్ణన్ తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కొత్త పరిష్కారాలు కనుగొనేందుకు వర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలనిసూచించారు. వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యం పెరుగుతున్నప్పటికీ, వైద్యులు మానవత్వాన్ని ఎన్నడూ మరువరాదని ఆయన హితవు పలికారు. రోగుల పట్ల కరుణ, మానవత్వం, ఆత్మీయత చూపడమే వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని స్పష్టంచేశారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు,దాని దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్యులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆరుతడిపంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

ఏ ఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 26(డీకే చాటింపు): ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రబీ సీజన్లో రైతులను ఆదుకో వాలని, పెరుగు తున్న నిత్యావసర ధరలను నియంత్రిం చాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ధర్నా చేసి కలెక్టర్ గారికి మెమొరండం ఇచ్చారు.ఈ సందర్భం గా ఏ ఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రైతులను వరి పంట వేయవద్దంటూ అలాగే రైతులను ప్రత్యామ్నా య పంటల వైపు మళ్లించాలని కలెక్టర్ గారిని వేల్పూర్ భూమయ్య,దేశెట్టి సాయి రెడ్డిలు కోరారు. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, జొన్న, కుసుమ, ఆవాలు, పెసర, మినుము, శనిగలు, తదితర పంటల వైపు రైతులను ప్రోత్సహించి ఈ పంట లకు విత్తనాలు ప్రభు త్వమే ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా, మిగతా రైతులకు 80 శాతం సబ్సిడీపై ఇవ్వాలని వారు కోరారు. ఖరీఫ్ సీజన్లో తీసుకున్న రైతుల రుణాలను వాయిదా వేసి రబి సీజన్ గాను కొత్త రుణాలు ఇవ్వాలి. అలాగే పశుగ్రాస కొర తను వివరించడానికి గడ్డి విత్తనాలను, ధానా లను 80శాతం సబ్సిడీ పై అందించి పాడి పశువు గొర్రె మేక రైతులను ఆదుకోవాలి అన్నారు.యంత్ర లక్ష్మీ లో రైతులకు సరిపడా అన్ని రకాల యంత్రా లను 80 శాతం సబ్సి డీతో అందించాలి గ్రామాలలో ఉపాధి పనులను విస్తరించి సంవత్సరానికి ఒక మనిషికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలి అలాగే రోజుకు 700 రూపా యలు కూలి ఇవ్వాలి. ఎల్లినో నుఅడ్డం పెట్టు కొని వ్యాపారస్తులు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతున్నారని వారన్నారు.గత సంవత్సరం సన్న బియ్యం కింటాల్ మీద 3000 నుండి 3500 వేలకు పెరిగినవి. రేషన్ షాపులలో ఒక్కొక్కరికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు కిలోలకు బదులు ప్రతి ఒక్కరికి 12 కిలోల చొప్పున ఇవ్వాలని అలాగే బియ్యంతో పాటు ఇతర పప్పులు నూనెలు చింతపండు తదితర 12 రకాల వస్తువులను అందించి ప్రజలను ఆదుకో వాలని భూమయ్య సాయి రెడ్డి లు ప్రభు త్వాన్నికోరారు.ప్రభుత్వాలు రైతులకు , రైతు కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కిసాన్ సమ్మన్ నిధి 12 వేలకు బదులు 20,000 రూపాయలకు పెంచాలని అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు చెల్లించాలని వరన్నారు..రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న సంవత్స రానికి 12,000 బకా యిలతో సహా చెల్లించా లని కరెంటును నిరంత రంగా 12 గంటల పాటు ఇవ్వాలని అన్నారు. మంచిప్ప 21 ప్యాకేజి కి తగిన నిధులు కేటాయించి సత్వారమే పనులు పూర్తి చేయా లనీ వారు కోరారు. కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న విపత్తు నిధులను కేటాయిం చాలి. కావున రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకో వాలని వేల్పూర్ భూమయ్య, దేశెట్టి సాయి రెడ్డి లు కోరారు.ధర్నా అనంతరం ప్రజావాణి లో వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. సాయిలు, ఎల్. పర్వన్న, సహయ కార్యదర్శి దేద వత్ బన్సీ, జిల్లా నాయ కులు ఎస్. అనంత య్య. ఎస్. విట్టల్, నర్సాగౌడ్, రాపాని గంగాధర్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బి.భూమయ్య మల్లికార్జున్, ఎం. శివకుమార్, జేపీ గంగాధర్,శంకర్, ఎలాప్ప, అశోక్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం...

జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయలు



బెల్లంపల్లి (డీకే చాటింపు)మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి దీపం వెలిగించి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమురాజుల శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అంటే కేవలం ఒక మహర్షి పేరు మాత్రమే కాదని, ఆయన గొప్ప ఆలోచనకు, పరివర్తనకు, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకిని భారతీయ సాహిత్యంలో ఆదికవిగా గౌరవిస్తామని,ఆయన రచించిన వాల్మీకి రామాయణం భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలకు గొప్ప మార్గదర్శకమని కొనియాడారు.ముఖ్యంగా యువత మహర్షి వాల్మీకి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్య, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యతనిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొయ్యల ఏమాజీ,బొల్లెడ్ల కేశవరెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజు, జిల్లా కార్యదర్శి సీహెచ్ స్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కాసిపాక గంగారం,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, బిజెపి నాయకులు నస్పూరి లక్ష్మణ్, గంపల నరేష్,రామ్ హరీష్,డోలే చంద్ర కాంత్,దుర్గం భరత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా నారాయణపేటను ప్రకటించాలి

-ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి... -రైతు రుణాలు రీషెడ్యూల్ చేయాలి... -తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్... -నారాయణపేటలో తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) మహాధర్నా... -కలెక్టరేట్లో వినతి పత్రం అందజేత...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్)జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా



కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘంబండ ప్రాజెక్టు ఉన్న మక్తల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించినప్పుడు నారాయణపేట నియోజకవర్గాన్ని ఎందుకు కరువు ప్రాంతంగా ప్రకటించడం లేదని ప్రశ్నించారు.రెండేళ్లు గడుస్తున్నా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జిల్లా సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు.కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ. 25 వేల చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంటల చివరి దశలోనైనా బోర్ల ద్వారా పంటలను కాపాడుకునేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.రైతులు తీసుకున్న రుణాలను రీషెడ్యూల్ చేయడంతోపాటు ప్రత్యేకంగా కరువు రైతుబంధు ప్రకటించి ఆదుకోవాలన్నారు.పంటలు లేక ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రేషన్ దుకాణాల ద్వారా కారం పొడి,పప్పు, ఉప్పు,చింతపండు వంటి నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. రానున్న ఎనిమిది నెలల పాటు రైతులకు,ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి సమస్యలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని గవినోళ్ల శ్రీనివాస్ విమర్శించారు.కేసీఆర్ను ముఖ్యమంత్రిని చేస్తే పది లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని విమర్శించారు. పాలమూరు ప్రాంతం నుంచి ఎంపీగా గెలిచిన తర్వాత కూడా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు.కేసీఆర్ తమను మోసం చేశారనే భావనతో కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య,ఉచిత వైద్యం, సామాజిక న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు కార్పొరేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య అందించే బాధ్యత తీసుకుంటామని,యువతకు ఉపాధి కల్పించడంతోపాటు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని కవితక్క ప్రకటించినట్లు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని, అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి కరువు పరిస్థితులపై వాస్తవ వివరాలు సేకరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కార్యాలయాలు,మంత్రి నివాసాల ముట్టడికి తెలంగాణ రక్షణ సేన వెనుకాడదని హెచ్చరించారు. మహాధర్నా అనంతరం నాయకులు,కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్కు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయ ఏఓ అనిల్ కుమార్కు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని ఏఓ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ఇంచార్జి సిహెచ్ వెంకటన్న, కొడంగల్ ఇంచార్జి రాజా ప్రభాకర్,దామరగిద్ద అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,మహిళా అధ్యక్షులు సంధ్యారాణి,కొత్తపల్లి అధ్యక్షులు శివశంకర్,జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్,నారాయణ రెడ్డి,తనిష్క వివిధ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ వస్తువులపై, కల్తీ తయారు కేంద్రా లపై ప్రజలు స్పందించాలి

కల్తీ ఆహారం తినడం మానేయండి సామాజికవేత్త కొట్టురు అశోక్









ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 26 (డీకే చాటింపు): హైదరాబాద్ మహా నగర మరియు రాష్ట్రం లోని మున్సిపల్ , పట్టణ పరిధిలో కల్తీ వస్తువులపై, కల్తీ తయారు కేంద్రా లపై ప్రజలు స్పందించా లనీ , ఇకనైనా మేల్కో వాలని సామాజికవేత్త శ్రీమాన్ కొట్టూర్ అశోక్ పిలుపు ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో జిల్లాల్లో అస్తవ్యస్తంగా మారిన ప్రజా సౌకర్యా లు, జీహెచ్ఎంసీ అధికారుల అలస త్వంపై మనమంతా గళం విప్పాల్సిన సమయం వచ్చింది. సామాన్య ప్రజలు రోజువారీ ఎదుర్కొం టున్న డ్రైనేజీ సమ స్యలు, అధ్వాన్న పు రోడ్లు, వీధి కుక్కల భయం, చెత్త పేరుకు పోవడం వంటి మౌలిక సమస్యలపై నగర ప్రజలందరూ ఐక్యంగా స్పందించా లని పిలుపు ఇచ్చారు. ఈ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం సాధించ డానికి పౌరులుగా మనం చేయగలిగే 4 ముఖ్యమైన చర్యలు, అఫీషియల్ యాప్ మీ కాలనీలోని రోడ్ల గుంతలు, డ్రైనేజీ లీకేజీలు, వీధి దీపాల సమస్యలను ఫోటో తీసి యాప్లో నేరుగా ఫిర్యాదు చేయండి. ట్విట్టర్ (శ) వేదికగా నిరసన: సమస్యల ఫోటోలు/వీడియోలను ఏ+ఎవీజూఅశ్రీఅఅవ మరియు జోనల్ కమిషనర్ల ఖాతాలను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చెయ్యాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్: అత్యవసర సమస్యల కోసం జీహెచ్ఎంసీ హెల్ప్లైన్ నెంబర్ 040-21111111 కు ఫోన్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేయలని స్థానిక కాలనీ అసోసియేషన్లు (=ఔూ) కలిసి మీ పరిధిలోని వార్డు కార్యాలయంలో లేదా జోనల్ ఆఫీసులో వినతిపత్రం సమర్పించండి. నగరాన్ని కాపాడు కోవడానికి పౌర సమాజం మేల్కొనడం, అధికారులను నిలదీ యడం మన బాధ్యత అని అన్నారు .

ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి ముప్పు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



రంగారెడ్డి, అక్టోబర్ 26 (డీకే చాటింపు) ప్రజాస్వామ్య అస్తిత్వమే ఓటు హక్కు అని ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నాడు మీడియా వారితో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరే కీలకమని, ఓటును కాపాడుకోవడం అంటే దేశాన్ని కాపాడడమే అని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లు తొలగిస్తున్నారని ఎన్నికల సంఘంతో పాటు కమిషనర్ జ్ఞానేష్ కుమార్ భారతీయ జనతా పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలు బయ టపెట్టారని ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులలో ఓటు హక్కు కీలకమని దానిని దెబ్బతీస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని, ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కును కాల రాస్తే భవిష్యత్తులో ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఏసిసి టిపిసిసి పిలుపుమేరకు నవంబర్ 1న ఢిల్లీలో జరిగే మహా ధర్నాకు, రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనేందుకు సంసిద్ధమవుతున్నారని అన్నారు. ఓటు బచావో దేశ్ బచావో నినాదం తో పోరాటం కొనసాగించేందుకు సిద్ధమవు తున్నామని ఈ సందర్భంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు

నేడు ఈటల పాదయాత్ర ప్రారంభం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా(డీకే చాటింపు): జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ను తరలించాలనే డిమాండ్తో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తలపెట్టిన పాదయాత్ర మంగళవారం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వద్ద నుంచి ఉదయం 9 గంటలకు మొదలవనుంది.

స్థానికులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈటల పిలుపునిచ్చారు. ప్రభుత్వం దిగొచ్చి డంపింగ్ యార్డ్ను తరలించే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కాలుష్య నియంత్రణకు, సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం కోసం ఈటల ఈ పాదయాత్ర ఆలోచన చేసిన సంగతి తెలిసిందే.



28న ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపక వేడుకలు

సీనియర్ పాత్రికేయులకు సన్మానాలు



(డీకే చాటింపుహైదరాబాద్): దేశవ్యా ప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరా డుతున్న మొట్టమొదటి జాతీయ జర్నలి స్టుల యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఈ నెల 28న రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ తెలిపారు.1950 అక్టోబర్ 28న ఢిల్లీలో స్థాపించిన ఐఎఫ్ డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక వేడుకలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో జరపాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాలలో ఐఎఫ్ డబ్ల్యూజే జెండావిష్కరణలు, సభలు సమావేశాలు, సామాజిక సేవాకార్యక్రమాలు, సీనియర్ పాత్రికేయులకు సన్మానం తదితర కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త వేడుకల్లో భాగంగా 28న ఉదయం 11గంటలకు హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.త్యాగరాయగాననసభలో కేక్ కటింగ్ తో వేడుకలు జరుగుతాయని, ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులకు సన్మానం జరుగుతుందని వివరించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

సారంపల్లి సేవలు చిరస్మరణీయం

(డీకే చాటింపు,హైదరాబాద్): అఖిల భారత కిసాన్ సభ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు, రైతాంగ ఉద్యమ నేత కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి జీవితం, రైతాంగ హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సారంపల్లి సంస్మరణ సభ జరిగింది. సభలో మాజీ ఎమ్మెల్యే, అఖిల భారత కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ మాట్లాడుతూ మల్లారెడ్డి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని, రైతుల హక్కుల పరిరక్షణకు సాగించిన ఉద్యమాలను స్మరించుకున్నారు. రైతాంగాన్ని సంఘటితం చేయడంలో, వ్యవసాయ రంగ సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. రైతాంగ సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. రైతుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, రైతాంగ ఉద్యమ బలోపేతానికి కృషి చేసిన సారంపల్లి మల్లారెడ్డి సేవలు వామపక్ష ఉద్యమానికి, రైతాంగ పోరాటాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని అన్నారు. 24 శాతం లోటు వర్షపాతంతో పంటలకు భారీ నష్టం జరిగిందని అన్నారు. దిగుబడి తగ్గిపోతున్నదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు రూ. 30,000, వాణిజ్య పంటలకు రూ. 50,000 ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి, వరి, మొక్కజొన్న పంటలను రైతులకు నష్టం జరగకుండా కొనుగోలు చేయాలని అన్నారు.ప్రభుత్వం కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి. కేంద్ర బృందని పిలిచి సహాయం పొందాలని డిమాండ్ చేశారు. సంస్మరణ సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, కందాల ప్రమీల, సుధాకర్ రెడ్డి, మాదినేని రమేష్, తుమ్మల వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఉడత రవీందర్, బొంతు రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, మల్లు నాగార్జున రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాటూరు బాలరాజు గౌడ్, భుక్య చందు నాయక్, వర్ణ వెంకట్ రెడ్డి, కొంగరి వెంకట్ మావో, డి బాలరెడ్డి, ఎం శ్రీనివాస్, పల్లపు వెంకటేష్, దుబ్బాక రామచందర్, కొక్కొరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం,అక్టోబర్,27, 2026

నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని!

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి.శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" ఆను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేంద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" ఆని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునుల కావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్పప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి,పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్ద ంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది.



ఎల్ నిలో పరిస్థితులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.. రాష్ట్రానికి రెండు సంవత్సరాలకు సరిపడా భండాగారం..

నీటిని ఒడిసి పట్టి, విద్యుత్ నియంత్రణ చేయాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్..



డీకే చాటింపు, హుస్నాబాద్; ఎల్ నిలో పరిస్థితులు ఎదుర్కోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలనీ, నీటిని వృధా చేయకుండా ఒడిసి పట్టి, విద్యుత్ నియంత్రణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ అమాత్యులు పొన్నంప్రభాకర్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో వరి మరియు పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా,రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు కురవాలని పాడిపంటలు పండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో మహాచండీయాగంలో అమ్మవారిని కోరుకున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 136 వరి,పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, నేటి నుంచి ఆయా కేంద్రాలు కొనుగోలు ప్రారంభం అవుతావని అన్నారు. వీంజూ ధర ూా గ్రేడ్ సన్నధాన్యం కి 2461/- గాను బి గ్రేడ్ కి 2441/- ఉందనీ, కల్లాల్లోనే అంతకన్నా ఎక్కువ ధర పెట్టీ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈసారి వరి తక్కువగా వేయడం వల్ల ధాన్యానికి డిమాండ్ అధికంగా ఉందనీ, పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి దళారులు కల్లాల్లోకి వస్తున్నారు కావున మోసపోవద్దనీ, మద్దతు ధర కన్నా అధికంగా రేటు ఇచ్చి కొనుగోలు చేస్తే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధరకు కన్నా తక్కువగా అమ్ముకోవద్దనీ, సన్న వడ్లకి బోనస్ మీ ఖాతాల్లో వేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.కొనుగోళ్ళులో, తూకంలో ఇబ్బందులు రావద్దనీ, ధాన్యం,పత్తి ఎంత వచ్చిన కొనుగోలు చేస్తామని అన్నారు. రాబోయే కాలంలో రైతులే స్వచ్ఛందంగా వరికి దూరం ఉండే అవకాశం ఉంటుందనీ, ఇప్పటికే ప్రభుత్వం నుండి వచ్చే సీజన్ లో వరిసాగు చేస్తే నీళ్లు ,విద్యుత్ ఇబ్బందులు ఎదురవుతాయని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేబినెట్ లో రాష్ట్రానికి రెండు సంవత్సరాలకు సరిపడ భండాగారం ఉందని అన్నారు. రాష్ట్రంలో 300 కి పైగా కరువు మండలాలు ఉన్నాయనీ, రానున్న రోజుల్లో ఎల్ నినో తీవ్రత పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు కావున తాగునీరుకి కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఇప్పట్నుంచే నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ అన్నారు.ఈనెల28 వ తేదీ అన్ని రాజకీయ పార్టీల తో ఎల్ నినో ఎదుర్కోవడానికి సమావేశం నిర్వహిస్తున్నామని అనంతరం హుస్నాబాద్ లో కూడా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎల్ నినో ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంశాలపై చర్చించుకుందామని అన్నారు. 28 అఖిలపక్ష సమావేశం తర్వాత అఖిలపక్ష పార్టీలను తీసుకుపోయి ఢిల్లీ వెళ్లి మనకు కావాల్సినవి ఢిల్లీ వెళ్లి అడుగుతామని, ఎల్ నినో ప్రభావం ప్రపంచ దేశాల్లో ఉందనీ, దీనిపై రాజకీయ విమర్శలు చేసుకోవడం మానుకోవాలనీ అన్నారు. 2007 లో ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువలకు భూసేకరణ వేగంగా జరుగుతుందనీ, భూములు కోల్పోయిన వారి త్యాగాలు గుర్తిస్తామని, భూములు త్యాగాలు చేస్తేనే వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందనీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు గ్రామాల వారిగా సమీక్ష చేసుకోవాలని, 10 ఏళ్లలో ఎన్ని ఇళ్లు వచ్చాయో, ఇప్పుడు ఎన్ని వచ్చాయో చర్చ జరగాలని అన్నారు. నియోజకవర్గంలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు, రెండవ దశలో 2000 ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయనీ, గుడిసెల్లో ఉన్న వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. చిగురుమామిడి,సుశీదరగిరి రోడ్లు, అభివృద్ధిలో ఇల్లు కోల్పోయిన వారికి, హుస్నాబాద్- అక్కన్నపేట, మల్లెచెట్టు చౌరస్తా నుండి ఇల్లు కోల్పోయిన వారికి, చౌటపల్లి పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయి అర్హత ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండిలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతిరెడ్డి, సుధాకర్, ఆర్డీవో రామ్మూర్తి, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి లో ఘనంగా కళాకారుల దినోత్సవం

రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు



చిగురుమామిడి (డికె చాటింపు) మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ప్రపంచ కళాకారుల దినోత్సవం చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి మిఠాయిలు తినిపించుకొని ప్రత్యేక పూజలు చేసి భజన పాటలు పాడారు ఇందులో చిగురుమామిడి కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాకారులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ మునగడ కోసం మంచి చెడులు,ధర్మ ఆధర్మలు, సంస్కృతి సంప్రదాయాలు మంచి విషయాలపై అవగాహన గత చరిత్ర ఆనవాళ్లు భవిష్యత్తు కార్యచరణల గురించి వేష భూషణాలతో కళ్ళకు కట్టినట్టు చూపెడుతూ పద్య,గద్యాలతో వారి పాటలతో అందరినీ మైమరిపించి ఉన్నది ఉన్నట్టు ప్రజలందరికీ తెలిపే ఈ కళాకారులు కడు దయనీయ పరిస్థితులలో ఉన్నారు చాలామంది కళాకారులు నిర్దిష్టమైన పనులు లేకుండా కళల వెంబడి తిరుగుకుంటూ వాళ్ల జీవనోపాది లేకుండా ఎంతో ఇబ్బందుల పాలవుతున్నారు కాబట్టి కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలని అర్హులైన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తద్వారా ప్రభుత్వ పథకాల ప్రోత్సాహకం కొరకు వారిని వాడుకోవాలని అలాగే 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు 5000 రూపాయల పింఛను ఇవ్వాలని ప్రతి మండల కేంద్రంలో ఆయా కళాకారుల కమిటీలకు భూషణాల సంబంధించిన కిట్టు మరియు వాయిద్య పరికరాలు అలగే సౌండ్ సిస్టం అందించాలని దాని ద్వారా కళాకారులు ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేసే వీలుంటుంది కాబట్టి ఈ వసతులు కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ళను మరియు వ్యక్తిగత రుణాలను కళాకారులకు ప్రత్యేకంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజకుమార్ తో పాటు ఉపాధ్యక్షుడు మూసాపూరి సంపత్ సంయుక్త కార్యదర్శి కుతాడి కొమురయ్య గౌరవ సలహాదారు నిలుగొండ కిషన్ సహాయ కార్యదర్శి మొగిలి బొందయ్య, మల్లం బాలయ్య కళాకారులు అనుపోజు ఇంద్రయ్య, శ్రీరామోజు రాములు, బాలయ్య, పత్తం రాజమల్లు, మర్రి చంద్రయ్య, పోలోజు రమేష్, మినుగుల వెంకటి, పెనుకుల వెంకటి,మినుగుల శ్రీనివాస్, పూల శ్రీనివాసరెడ్డి, కుమారస్వామి, కాశివేణి ఐలయ్య, పోగకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో బెల్ట్ షాపులు నివారణకై చర్యలు తీసుకోండి



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 26 (డీకే చాటింపు):రుద్రూర్ మండలం రాయపూర్ గ్రామపంచాయతీ పరిధిలో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను వెంటనే నివారించాలని కోరుతూ ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన అవసరం ఉందని తెలుపుతూ రుద్రూర్ ప్రజావాణిలో ఎంపీడీవోకు గ్రామ సర్పంచ్ వినతిపత్రం అందించారు. గ్రామ సర్పంచ్ గంగమ్మ , ఉప సర్పంచ్ అర్చన లు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ కూలీలు ఆరుగాలంకష్టించి బెల్ట్ షాపులు ఉండడంతో మద్యానికి బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తుంది వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామానికి చెందిన మహిళలు వార్డు మెంబర్లు తదితరులు కూడా వచ్చి వినతి పత్రం అందించారు.

ఫతేపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు హఠాన్మరణం



ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 26 (డీకే చాటింపు):ఆర్మూర్ నియోజకవర్గంలోని ఫతేపూర్ గ్రామంలో కాంగ్రెస్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మట్టి పెద్ద భూమన్న హఠాత్తుగా మరణించడంతో దిగ్భ్రాంతి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, డి సి సి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు నాగరాజు, ప్రవీణ్, దామోదర్ నవీన్ ,రమేష్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నవంబర్ 1న "పన్నెండేండ్ల సభలు"

(డీకే చాటింపు, హైదరాబాద్):నగరంలోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో "పన్నెండేండ్ల సభలు" వర్తమాన – తెలంగాణ సంభాషణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ సభకు తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం అధ్యక్షత వహిస్తారు. సీనియర్ పాత్రికేయులు కే. శ్రీనివాస్ కీలకోపన్యాసం చేస్తారు. అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,టీ ఎన్ జీ ఓ మాజీ అధ్యక్షులు జీ. దేవీప్రసాద్, టీ యూ డబ్ల్యూ జే అధ్యక్షులు విరహత్ అలీ, నేటినిజం ఎడిటర్ బైస దేవిదాస్,తెరవి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. శంకర్ పాల్గొంటారు. భోజనం విరామం. అనంతరం జరిగే కార్యక్రమంలో తెరవి జంట నగరాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ అధ్యక్షత వహిస్తారు. వక్తలుగా వీక్షణం ఎడిటర్ వేణు,కాకతీయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలరాజు,రచయిత నీహారిణి ఆప్తవాక్యం చేస్తారు.సాయంత్రం 4గంటలకు నిర్వహించే కవి సమ్మేళనం కార్యక్రమానికి తెరసం జంట నగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు అధ్యక్షత వహిస్తారు.ఆత్మీయ అతిథులుగా రచయిత పరిశోధకుడు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి,తెలుగు భాషా చైతన్య సమితి డాక్టర్ వి. జయప్రకాశ్ పాల్గొంటారు.వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ ప్రతినిధిఅక్టోబర్ 26(డీకేచాటింపు): డిచ్పల్లి ఏడో బెటాలియన్ లోని వేంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుగుతున్నాయి.ప్రతిరోజు ఉదయం అభిషేకాలు, మధ్యాహ్నం నిత్యాన్నదానం, సాయంత్రం అర్చనలు, ప్రసాద గోష్టి నిర్వహించారు.గత శుక్రవారం ప్రారంభమైన ఉత్సవాలు నేటితో ముగుస్తాయి. ఐదు రోజులుగా అనేక కార్యక్రమాలతో పాటు అన్నదానం పెద్ద ఎత్తున చేపట్టారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ నారాయణ, ధర్మకర్త కే. శ్రీనివాస్ రెడ్డి (హైదరాబాద్), రాణి, మల్లారెడ్డి, విక్టరీ స్కూల్ యాజమాస్యం ఉష, గంగాధర్, సుజాత, సురేష్ కుటుంబ సభ్యులు, బెటాలియన్ సిబ్బంది అన్నదానం చేశారు.

తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం...



బెల్లంపల్లి (డికే చాటింపు) జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి బయలుదేరుతున్న ఉద్యమకారులను అరెస్టు చేయడం నిర్బంధించడము చాలా సిగ్గుచేటు తెలంగాణ ఉద్యమ సమయంలో కేసులు సైతం లెక్కచేయకుండా తెలంగాణ సాధన కోసం కష్టపడి పని చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఇబ్బంది పాలు చేస్తా ఉన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు కల్లిబొల్లి మాటలు చెప్పి ఉద్యమకారుల హామీలు నెరవేరుస్తామని హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని కొన్ని డిమాండ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి ప్రయత్నించిన ఉద్యమకారులను అణిచివేసే విధంగా ఉద్యమకారులను నీరు కార్చే విధంగా ఈరోజు బెల్లంపల్లిలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించటం జరిగింది వెంటనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేనియెడల పువ్వెత్తున ఉద్యమ కార్యక్రమాలు రూపుదిద్దుకుంటామని హెచ్చరిస్తున్నాం అన్నారు అరెస్టు అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు ఎలిగేటి శ్రీనివాస్ పసులేటి వెంకటేష్, ఎరుకల సుందర్రావు, పరిష రవిశ్వర్, విజ్జగిరి రాజేందర్, చిట్యాల మధు, శంకర్ సింగ్ పాల్గొన్నారు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల 14వ రోజుకు చేరిన సమ్మె

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 26 (డీకే చాటింపు):తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులు గత 14 రోజులు గా నిలవధికంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచ చేయమని జేఏసీ నాయకులు అన్నారు.టియుసి ఐ నాయకులు సుధాకర్ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సమీర్ అహ్మద్ పి డి ఎస్ యు నాయకులు గణేష్ తదితరులు సమ్మె చేస్తున్న శిబిరానికి విచ్చేసి మద్దతు తెలిపారు. ఈరోజు నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ని జేఏసీ నాయకులు కలిసి సమస్యలపై విన్నవించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.



ఎన్నాళ్ళు..ఎన్నాళ్లు ఈ ఇక్కట్లు..!? సిబ్బంది పెరిగిన తీరని సమస్యలు..!

-నారాయణపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో క్యాష్ కౌంటర్ దగ్గర దయనీస్థితి... -ఒకటే కౌంటర్...ఆ కౌంటర్ దగ్గర బలమున్నవారే ముందుకు వెళుతున్నారు... -కౌంటర్ దగ్గర మూడు లైన్లు హవ్వా...!? -నాడు సిబ్బంది లేక ఇక్కట్లు...! -నేడు సిబ్బంది ఉన్న అదే పరిస్థితి...!? -క్యాష్ కౌంటర్ సమస్య దగ్గర సమస్యలు పరిష్కారం ఎప్పుడు... -బ్యాంక్ సేవలపై ఖాతాదారుల అసంతృప్తి...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో బ్యాంకు సేవలపై ఖాతాదారులు రోజురోజుకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదివరకు సిబ్బంది కొరతతో ఈ బ్రాంచిలో సమస్యలు ఉత్పన్నమయితే..తాజాగా బ్యాంకులో సిబ్బంది పుష్కలంగా ఉన్న సమయంలో సైతం ఖాతాదారులు పలు ఇబ్బందులకు గురికావడం గమనార్హం. ఈ విషయాన్ని పరిశీలిస్తే..ఈ బ్యాంకులో మేం ఇంకా ఎన్నాళ్లు ఈ సమస్యలను ఎదుర్కోవాలని ఖాతాదారులు బ్యాంక్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో అధికారులు ప్రతినిత్యం ఒకే క్యాష్ కౌంటర్ ద్వారా లావాదేవీలు జరుపుతుండడంతో ఖాతాదారుల సమస్యలు అంతా ఇంతా కాదని చెప్పవచ్చు.సోమవారం ఉదయం10:30 గంటలకు ఖాతాదారులు బ్యాంకులో నిండుక పోయారు.క్యాష్ కౌంటర్ ఒకటే ఉండడంతో పలువురు ఖాతాదారులు క్యూలో నిల్చున్నారు.ఆ తర్వాత కౌంటర్ దగ్గర గుంపులు గుంపులుగా చేరి ఒకరినొకరు తోసుకున్నారు. నేను ముందు వచ్చాను.. అంటే లేదు లేదు నేను ముందు వచ్చాను అంటూ వాదించుకున్నారు.కౌంటర్ ముందు క్యూ లైన్ ఉందని భావించి మరికొందరు ఆ పక్కనే ఉన్న కుర్చీలో కాస్త సేపు సేద తీరారు.కుర్చీలో కూర్చున్న వారు పైకి లేచే సమయంలో మీరు ఇప్పుడే వచ్చారు..మేము మొదటి నుంచి క్యూ లైన్లో ఉన్నామని ఒకరినొకరు వాదించుకున్నారు.దాంతో ఖాతాదారుల మధ్య కొంత సేపు క్యాష్ కౌంటర్ దగ్గరనే వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. డబ్బులు జమ చేయడం.. చెల్లింపులు ఒకే కౌంటర్ ద్వారా జరుగుతుంది.దాంతో కౌంటర్ దగ్గర ఒకేసారి మూడు లైన్లలో ఖాతాదారులు నిలిచారు. కౌంటర్లోకి ఎవరైతే చేయి పెట్టారో వారికి క్యాషియర్ బ్యాంకు సేవలను అందించారు.మీరు లైన్లో ఉన్నారా..!?లేదా అనే విషయాన్ని మాత్రం ఆ క్యాషియర్ పట్టించుకోలేదు. ఆయన తమ పని చేసుకుంటూ వెళ్తున్నారే



తప్ప కౌంటర్ ముందు ఉన్న ఖాతాదారుల సమస్యలను ఆయన పట్టించుకోకపోవడం విశేషం.వాస్తవానికి ఈ బ్యాంకులో ఖాతాదారులకు ఎలాంటి సమస్యలు ఉత్పనం కాకుండా చూడవలసిన బాధ్యత బ్యాంకు మేనేజర్ ది.కానీ పర్యవేక్షణ లోపంతో అక్కడ ఈ పలు సమస్యలు ఉత్పానమవుతున్నాయి. ఉదయం10:30 గంటలకు వచ్చిన ఖాతాదారులు11:30 గంటల వరకు క్యూలోనే ఉండవలసి వచ్చింది.ఆ సమయంలోనే నారాయణపేట ఆర్టీసీ డిపో అధికారులు క్యాష్ జమ చేసేందుకు బ్యాంకుకు రావడంతో దాదాపు అరగంట పాటు ఆర్టీసీ వారికే సమయం గడిచిపోయింది. దాంతో కౌంటర్ మూసివేశారు.

నోట్ల లెక్కింపు మిషను ఒకటే...

వాస్తవానికి క్యాష్ కౌంటర్లో నోట్ల లెక్కింపుకు రెండు మిషన్లు ఉండాలి.కానీ ఒక మిషను మరమ్మతుకు గురి కావడంతో ఓకే యంత్రం ద్వారా నోట్ల లెక్కింపు చేపట్టారు.ఆర్టీసీ డిపో నుంచి వచ్చిన నగదు లెక్కించేందుకే దాదాపు అరగంట సమయం పట్టింది.అంతవరకు క్యాష్ కౌంటర్లో లావాదేవీలు జరగలేదు.అక్కడ ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా మూడు లైన్లు ఏర్పాటయ్యాయి.దానికి తోడు లైన్ లో ఎంతసేపు నిలబడాలని ఆ పక్కనే ఉన్న కుర్చీల్లో పలువురు సేద తీరారు.ఆర్టీసీ డబ్బులు జమ ముగిసిన తర్వాత క్యాషియర్ కౌంటర్ ను తిరిగి ప్రారంభించారు.అప్పుడు కౌంటర్ ముందు ఒకరిపై ఒకరు పడి నేను ముందు ఉన్నాను..అంటే నేను ముందు ఉన్నాని వాదించుకున్నారు.ఈ సందర్భంగా ఒకరినొకరు దూషించుకున్నారు.మొత్తం మూడు లైన్లలో ఎవరి బలం ఉంటే వారు క్యాష్ కౌంటర్లో చేయి పెట్టి బ్యాంకు వ్రక్రియను వ్యూర్తి చేసుకున్నారు.వాస్తవానికి గతంలో సిబ్బంది కొరతతో ఈ బ్రాంచ్ లో ఇబ్బందులు ఉండేవి.అయితే ప్రస్తుతం దాదాపు 6 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న ఒక క్యాష్ కౌంటర్ ను ఏర్పాటుచేసి ఖాతాదారుల నహనాన్ని బ్యాంకు మేనేజర్ పరీక్షిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.శని,ఆదివారాలు సెలవు దినములు కావడంతో సోమవారం బ్యాంకులో రద్దీ అధికంగా కానవచ్చింది.ఈ నేపథ్యంలో ఆదనపు క్యాష్ కౌంటర్ ఏర్పాటు చెయ్యకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం





అవుతున్నాయి.క్యాష్ కౌంటర్ దగ్గర ఎలాంటి సమస్యలు ఉత్పన్న కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.కానీ ఈ బ్యాంకులో ఉద్యోగులు మాత్రం ఎవరి వీధి నిర్వహణలో వారు ఉన్నారే తప్ప క్యాష్ కౌంటర్ దగ్గర ఉన్న ఖాతాదారులు పడుతున్న ఇబ్బందులు మాకెందుకులే అనే భావనలో బ్యాంకు ఉద్యోగులు కానవచ్చారు.నారాయణపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మొదటి నుంచి ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తుందనే పేరు ఉంది.కానీ సోమవారం నాటి పరిస్థితి చూస్తే ఎందుకు ఈ బ్యాంకులో సేవలు సక్రముగా జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. లోపం ఎవరిది..ఈ లోపాన్ని ఎందుకు సరిదిద్దలేకపోతున్నారనే ప్రశ్నలు ఖాతాదారుల నుంచి ఉత్పన్నమయ్యాయి.బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లయితే క్యాష్ కౌంటర్ దగ్గర ఈ సమస్యలు ఉత్పనం కాబోయే ఉండేవి కాదని పలువురు పేర్కొంటున్నారు.ఏదేమైనా సిబ్బంది సంఖ్య పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా బ్యాంకు ఖాతాదారులకు సేవలను అందించాలి.కానీ సిబ్బంది తక్కువగా ఉన్న..తాజాగా పెరిగిన ఖాతాదారుల సమస్యలు మాత్రం ఈ బ్రాంచీలో పరిష్కారం కాకపోవడం విశేషం. ఈ సమస్యపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తారని పలువురు ఖాతాదారులు కోరుతున్నారు.

సింగల్ విండో కాంపౌండ్లో కల్లు దుకాణం..!

-జనసంచారం..ఆపై సింగల్ విండో కార్యాలయం ముందు భాగంలోనే కల్లు దుకాణం... -ఈ కల్లు దుకాణం ఏర్పాటు పై పలువురు పలు రకాలుగా విమర్శలు... -నాకు ఆ విషయం తెలియదు..నేను సెలవులో ఉన్నాను... -నారాయణపేట సింగల్ విండో కార్యదర్శి... -అనుమతి గల దుకాణాన్ని అక్కడికి షిఫ్ట్ చేశాము... -కల్లు డిపో నిర్వాహకులు... -నారాయణపేట సింగల్ విండో కాంపౌండ్లో నూతనంగా ఏర్పాటైన కల్లు దుకాణం...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట సింగల్ విండో కాంపౌండ్లోకి కల్లు దుకాణం వచ్చేసింది..!? మీరు ఆశ్చర్యపోతున్నారా.. అవునండి మీరు విన్నది నిజమే..!ఇది వినడానికి మీకు వింతగా అనిపించవచ్చు.సింగల్ విండో కాంపౌండ్ లోకి కల్లు దుకాణం ఏర్పాటు కావడంతో పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే... నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శాఖ అనుమతితో 4 కల్లు నడుస్తున్నాయి.అందులో ఒకటి పేరపల్ల రూట్లో, రెండోది యాదిగిరి రూట్లో,మూడవది నారాయణపేట పట్టణంలోని మహబూబ్ నగర్ రూట్లో ఓ పెట్రోల్ బ్యాంకు ముందు, నాల్గవది గాంధీనగర్ రూట్లో ఉంది.ఇందులో మూడోవ నెంబర్ షాపు మహబూబ్ నగర్ రూట్లో పెట్రోల్ బంక్ ప్రాంత నుంచి తాజాగా కొత్త బస్టాండు ప్రాంతంలో సింగల్ విండో కాంప్లెక్స్ ముందు భాగంలో ఉన్న షెడ్యూల్లోకి సోమవారం తరలించారు. సోమవారం నుంచి కల్లు విక్రయాలు ఈ షెడ్డు నుంచి ప్రారంభమయ్యాయి.జన సంచారం ప్రాంతంలో సింగల్ విండో ఆఫీసు ముందు భాగంలోనే కల్లు దుకాణాన్ని ఏర్పాటు చేయడం విశేషం. కల్లు దుకాణం ఏర్పాటుతో అక్కడ మందుబాబుల గోల ఇక ప్రారంభం కానున్నది. ఈ ప్రాంతంలో కల్లు దుకాణం ఏర్పాటుకు సింగల్ విండో అధికారులు ఏ విధంగా అనుమతించారని పలువురు పేర్కొంటున్నారు.

కల్లు డిపో నిర్వాహకులు మాట్లాడుతూ ఇది అనుమతి గల దుకాణం ..మహబూబ్ నగర్ రూట్లో ఉన్న మూడవ నెంబరు కల్లు దుకాణాన్ని ఇక్కడికి షిఫ్ట్ చేయడం జరిగిందని తెలిపారు.ఇదే విషయంపై సింగల్ విండో కార్యదర్శి పి. అశోక్ కుమార్ ను డీకే చాటింపు ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా సింగల్ విండో కాంపౌండ్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్లు దుకాణం విషయం తమకు తెలియదని..ఈరోజు నేను సెలవుల్లో ఉన్నట్లు తెలిపారు.మంగళవారం వీధుల్లోకి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని పరిశీలిస్తానని తెలిపారు.

అయితే సింగల్ విండో పరిధిలోని ఆ స్థలాన్ని ఇదివరకే ఇతరులకు కేటాయించడం జరిగిందని, వారి ద్వారా కేటాయింపు జరిగి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. జనసంచారం ప్రాంతంలో ఈ కల్లు దుకాణాన్ని ఏ విధంగా ఏర్పాటు చేశారా అనేది సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రెండు హోటల్స్ మధ్య ఖాళీగా ఉన్న షెడ్డులో నూతన కల్లు దుకాణం ఏర్పాటు కావడ జరిగింది.మరి ఈ విషయంపై సింగల్ విండో అధికారులు, ఎక్సైజ్ అధికారులు ఏ మేరకు స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..!?

లోకల్ పోల్స్ కు కాంగ్రెస్ రెడీ...

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని పూర్వవైభవం సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్నిర్మించే క్రమంలో 10 మంది సీనియర్ నేతలతో కూడిన రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ కమిటీకి సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ పీసీసీ చీఫ్ ఎన్. రఘువీరారెడ్డిని ఛైర్మన్‌గా, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలంను కన్వీనర్‌గా నియమించడం ద్వారా కాంగ్రెస్ తన పాత కాపులను, అనుభవజ్ఞులను మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు తగిన వేదికను సిద్ధం చేసింది. ఈ తాజా నియామకాల్లో ప్రధానంగా ఆకట్టుకుంటున్న అంశం రఘువీరారెడ్డి రీ-ఎంట్రీ. రాష్ట్ర విభజన అనంతరం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపిన ఆయన, గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక, వ్యవసాయ కార్యక్రమాలకే పరిమితమయ్యారు. అయితే, రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత నాయకుడిగా, సౌమ్యుడిగా ఆయనకున్న మంచి పేరును వాడుకోవాలని ఏఐసీసీ భావించింది. బిసి, యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా, ఉమ్మడి ఏపీలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రఘువీరారెడ్డి నాయకత్వం.. సైలెంట్‌గా ఉన్న పాత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే అవకాశం ఉంది. ఈ 10 మంది సభ్యుల కమిటీ ప్రాథమిక విధి కేవలం టికెట్ల కేటాయింపు లేదా కార్యాలయ వ్యవహారాలకే పరిమితం కాదు. సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, తులసిరెడ్డి, షేక్ మస్తాన్ వలి వంటి దిగ్గజాలతో కూడిన ఈ బృందం త్వరలోనే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనుంది.

మిషన్ కర్మయోగి వర్మాప్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



విజయవాడ : విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరిగిన మిషన్ కర్మయోగి వర్మాప్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ వర్మాప్కు ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటి బిల్డింగ్లో అత్యుత్తమ రాష్ట్రంగా ఏపీ మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావుకు అవార్డును అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన కర్ణాటక, మూడో స్థానంలో ఒడి విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరిగిన మిషన్ కర్మయోగి వర్మాప్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొని ప్రసంగించారు. ఈ వర్మాప్కు ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటి బిల్డింగ్లో అత్యుత్తమ రాష్ట్రంగా ఏపీ మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావుకు అవార్డును అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా రాష్ట్రాలకు కూడా సీఎం చంద్రబాబు అవార్డులు అందించారు.శా రాష్ట్రాలకు కూడా సీఎం చంద్రబాబు అవార్డులు అందించారు. చంద్రబాబు మాట్లాడుతూ రియల్ టైమ్ గవర్నెన్సు ద్వారా ఎప్పటికప్పుడు పాలనా వ్యవహారాలను, పౌరసేవల నాణ్యతను పర్యవేక్షిస్తున్నాం. డేటా లేక్ లాంటి వ్యవస్థలు, ఇ- ఫైళ్ల విధానం ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. పెర్ఫార్మెన్సు ఇండి కేటర్లను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో సూచనలు జారీ చేస్తున్నామని అన్నారు.ఐ గాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా 2 కోట్ల కోర్సులను పూర్తి చేసి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టిన యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను. ఉద్యోగులు, ప్రభుత్వ యంత్రాంగం లేకుండా ఏ ప్రకృతి విపత్తును ఎదుర్కోలేం, పండుగలైనా, కార్యక్రమాలైనా ఉద్యోగులే కీలకం. కుటుంబాలను సైతం పక్కన పెట్టి ఉద్యోగులు ప్రజా సేవలో నిమగ్నం అవుతున్నారు. వారిని ఎప్పుడూ విస్మరించలేం.. అందుకే వారి సామర్థ్యాలను పెంచేలా, నైపుణ్యాలు అందిపుచ్చుకునేలా ఈ శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నాం. నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఐగాట్ -మిషన్ కర్మయోగి ప్రయత్నం చేస్తోంది. రీల్స్ కంటే కెపాసిటి బిల్డింగ్ కోసం సమయం వెచ్చిస్తే మన వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రజలకు అందించే సేవల నాణ్యత పెరగాలంటే టెక్నాలజీని, విధానాలను అనుసంధానిస్తూ ముందుకు వెళ్లాలి. ప్రభుత్వ శాఖల మధ్య నిరంతరాయంగా సమాచార పంపిణీ జరగాలి అప్పుడే వేగంగా నిర్ణయాలు తీసుకోగలం. యువత ఆకాంక్షలకు అనుగుణంగా మనం నిర్ణయాలు తీసుకున్నప్పుడే దేశం అగ్రస్థానానికి చేరుతుందని అన్నారు.సంక్షోభంగా మారకముందే మనం సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించేలా నైపుణ్యాలు పెరగాలి. సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి చేసేలా ప్రభుత్వ యంత్రాంగం సమాయత్తం కావాలి. దేశంలోని ప్రతీ పౌరుడి జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా మనం అంతా కలిసి పనిచేయాలి. పీ4 లాంటి కార్యక్రమాల ద్వారా జీవన ప్రమాణాలను పెంచటం సాధ్యం అవుతుంది. ప్రాంతాలు, భాషలు, సంస్కృతులూ వేరైనా దేశంగా మన అందరి లక్ష్యం ఒక్కటే.

సైలెంట్ రిటైర్మెంట్‌కు రంగం సిద్ధం



విజయవాడ, : తాడేపల్లి ప్యాలెస్‌లో అసలేం జరుగుతోంది? ఐదేళ్లపాటు సర్కారుకు, పార్టీకి సర్వం తానై నడిపించిన ఆ సర్వజ్ఞుడు ఇప్పుడు సైలెంట్ రిటైర్మెంట్‌కు రంగం సిద్ధం చేసుకుంటున్నారా?. గత కొద్ది రోజులుగా తాడేపల్లి ప్యాలెస్‌లో చక్కర్లు కొడుతున్న ఓ గాసిప్ ఇప్పుడు వైఎస్సార్‌సీపీ అంతర్గత వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు రేపుతోంది. ఒకప్పుడు జగన్ నోటి నుంచి వచ్చే మాటకు ముందే ప్రెస్ మీట్లలో సమాధానాలు పేర్చిన ఆ అగ్రనేత.. ఇప్పుడు అధినేతతో విభేదించి తన సొంత దారి తాను చూసుకుంటున్నారనే గుసగుసలు వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి ఏడేళ్లుగా నాన్‌స్టాప్ బాటింగ్ చేసి, విపక్షాల విమర్శలన్నీ తన నెత్తిన వేసుకున్న ఆ కీలక సలహాదారునికి ఇప్పుడు సొంత పార్టీలోనే దిక్కుతోచని పరిస్థితి వచ్చిపడిందన్నది మొదటి పాయింట్. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత పార్టీ కేడర్ సైతం ఆయన్నే ప్రధాన ముద్దాయిగా చూస్తోంది. జగన్‌ను ప్రజలు మాత్రమే టార్గెట్ చేస్తే.. పార్టీలోని సొంత సోషల్ మీడియా సైన్యం కూడా సదరు నేత నిర్ణయాల వల్లే కొంప మునిగిందంటూ అంతర్గతంగా కారాలు మిరియాలు నూరుతోంది. ఇటు బాస్ వద్ద క్రెడిబిలిటీ పోయి, అటు కార్యకర్తల వద్ద పరువు పోయి.. ఇప్పుడు ఆయన పార్టీలో పూర్తి ఒంటరిగా మారారనే ప్రచారం జోరందుకుంది.తాజాగా మీడియా ముందుకు వచ్చిన సందర్భాల్లో అధినేత పక్కన కూర్చుని ఆయన పడ్డ పాట్లు చూసిన వారెవరికైనా వ్యవహారం తేడా కొడుతోందనే విషయం ఇట్టే అర్థమవుతోంది. లైవ్ కెమెరాల సాక్షిగా జగన్ అడ్డగోలు స్టేట్‌మెంట్లు ఇస్తుంటే.. దాన్ని సరిదిద్దలేక, ఆ తప్పిదాన్ని వెనకేసుకురాలేక సదరు మేధావి ముఖంలో కనిపించిన ఆందోళన అంతా ఇంతా కాదు. అధినేత మాటలకు, తన డిఫెన్స్‌కు ఇక ఏమాత్రం పొంతన కుదరడం లేదని ఆయన స్వయంగా ఒక నిర్ధారణకు వచ్చేశారని అంటున్నారు.ఇదే సమయంలో అత్యంత ఆసక్తికరమైన ఆర్థిక వ్యూహం తెరపైకి వచ్చింది. పార్టీ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారడంతో.. తన వ్యాపారాలు, భారీ పెట్టుబడులను గుట్టుచప్పుడు కాకుండా విదేశీ షెల్ కంపెనీలకు మళ్లించేలా భారీ

లావాదేవీల నెట్‌వర్క్ నడుస్తోందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రేపటి రోజున వైఎస్ కుటుంబ వారసత్వాన్ని, రాజకీయ పగ్గాలను ఆయనే లాగేసుకుని కొత్త రూపుతో తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదంటూ చెవులు కొరుక్కుంటున్నారు. ఐదేళ్లు అధికారాన్ని చక్రం తిప్పిన ఈ కీలక నాయకుడు నిజంగానే జగన్‌కు హ్యాండ్ ఇచ్చి సైడ్ అయిపోతున్నారా.. లేక ఇది ప్రత్యర్థులు ఆడుతున్న పక్కా మైండ్ గేమా అన్నది రానున్న రోజుల్లో తేలనుంది. ఏది ఏమైనా, తాడేపల్లి కోటలో మాత్రం అగ్గి రాజుకుందన్నది బహిరంగ రహస్యం! తన పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భరోసా నింపే ప్రయత్నం చేశారు. కార్యకర్తల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే, ఊరుకునే ప్రశ్నే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.మరీ ముఖ్యంగా పోలీసులను అడ్డం పెట్టుకుని, అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తే, వాళ్ల పని పడతామని జగన్ తనదైన స్టైల్‌లో వార్నింగ్ ఇవ్వడం గమనార్హం.స్థానిక సంస్థల ఎన్నికల్లో యుద్ధం చేయాలని తన పార్టీ కార్యకర్తలు, నాయకులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. గ్రేటర్ విశాఖ నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవన్నారు.

కొలిక్కి వచ్చిన వివేకా కేసు



హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో రోజుకో కొత్త మలుపు చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న కీలక నిందితుడు సునీల్ యాదవ్ సంచలన కామెంట్లతో విచారణాధికారులతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు, వెనుక ఉన్న కుట్ర కోణాలను తాను ఈడీ అధికారులతో పాటు బయటి ప్రపంచానికి కూడా వెల్లడిస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, లాభపడిన వ్యక్తుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ కేసు తీవ్రతను మరో స్థాయికి తీసుకెళ్లాయి.వివేకా హత్య ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభపడింది మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతి, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాత్రమేనని సునీల్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. అసలు సూత్రధారులను పక్కనపెట్టి తమ వంటి వారిని వేధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, విచారణ పారదర్శకంగా జరగాలంటే జగన్ , భారతిలను కూడా సీబీఐ, ఈడీ అధికారులు తక్షణమే విచారించాలని ఆయన బహిరంగంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం కంటే, కుట్రలో చురుగ్గా పాల్గొన్న సునీల్ యాదవ్ ఇలా తెగించి మాట్లాడటం కేసు గమనాన్ని మార్చేలా ఉంది.సునీల్ యాదవ్ చేసిన ఈ ఆరోపణలు దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా పలు అనుమానాలను, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. హత్య జరిగిన సమయం నుంచి నేటి వరకు లభ్యమైన ఆధారాలు, సాక్ష్యాలు ఒక వైపు వేళ్లు చూపిస్తున్నప్పటికీ.. దర్యాప్తు సంస్థలకు ఈ ప్రాథమిక అనుమానాలు ఎందుకు రావడం లేదనే చర్చ నడుస్తోంది. కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కీలక వ్యక్తుల సమీపానికి కూడా సీబీఐ అధికారులు వెళ్లేందుకు ఎందుకు సంకోచిస్తున్నారనే ప్రశ్నలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.దస్తగిరి, సునీల్ యాదవ్ కేవలం హత్యలో భాగం అయిన వారు. డబ్బుల కోసం ఆ పని చేసిన వారు. కానీ అసలు సూత్రధారులు , హత్యకు కారణమైన పెద్ద తలకాయలను విచారించకుండా, కేవలం క్షేత్రస్థాయిలో ఉన్న వారిపైనే దృష్టి సారిస్తే ఈ కేసు చిక్కుముడి ఎలా వీడుతుందనేది యక్షప్రశ్నగా మారింది. గత కొన్నేళ్లుగా సాగుతున్న ఈ హైప్రొఫైల్ హత్య కేసులో దస్తగిరి తరహాలోనే మరొక కీలక నిందితుడు బయటపడి నేరుగా మాజీ సీఎం కుటుంబాన్నే నిలదీయడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. సునీల్ యాదవ్ లేవనెత్తిన ఈ డిమాండ్లపై సీబీఐ, ఈడీ అధికారులు ఏ రకంగా స్పందిస్తారో, విచారణ ప్రక్రియను ఏ మలుపు తిప్పుతారో వేచి చూడాల్సి ఉంది.

గ్రూప్ తగాదాలు కు ఫుల్ స్టాప్ పడినట్టేనా..?



.హైదరాబాద్, , లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విమానాశ్రయం నుంచే అసలైన రాజకీయ స్వాగతం పలకనున్నాయి. ప్రభుత్వం నజావుగా సాగుతోందనుకుంటున్న తరుణంలో.. సొంత పార్టీకి చెందిన సీనియర్ మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబంపైనే గురిపెట్టి సంచలన ఆరోపణలు చేయడం అధికార కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఇప్పటికే పీసీసీ డిసిప్లినరీ కమిటీ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, రేవంత్ రెడ్డి నేరుగా నగరంలో అడుగుపెట్టిన తర్వాత తీసుకోవాల్సిన నిర్ణయం అత్యంత కఠినమైనదిగానూ, పార్టీ భవిష్యత్తును శాసించేదిగానూ మారనుంది.కొండా సురేఖ వ్యవహారాన్ని తేల్చడం అందరూ అనుకుంటున్నట్లు రేవంత్ రెడ్డికి అంత తేలికైన విషయమేమీ కాదు. కొండా కుటుంబం ఈ వివాదంలో మొదటి నుంచీ బీసీ కార్డు ను బలంగా ప్రయోగిస్తోంది. సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, బీసీ వర్గానికి చెందిన ఒక మహిళా మంత్రిపై వేటు వేస్తే.. అది ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజేపిలకు పెద్ద రాజకీయ ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. పైగా సురేఖను తొలగిస్తే తప్పనిసరిగా తక్షణమే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టాల్సి వస్తుంది. ప్యాక్ అయిన మంత్రివర్గంలో ఇప్పటికే పదవుల కోసం తీవ్ర పోటీ పడుతున్న అనేకమంది సీనియర్ నాయతెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడం పైకి ఎదురుదెబ్బగా కనిపించినప్పటికీ, వ్యూహాత్మకంగా ఆయన రాజకీయ పరిస్థితుల్ని చక్కదిద్దుకోవడానికి లభించిన సువర్ణావకాశంగా కనిపిస్తోంది. సుమారు పది రోజుల పాటు సాగే సుదీర్ఘ విదేశీ పర్యటనలో భాగంగా సీఎం హైదరాబాద్‌ను వీడగానే రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దూరంగా ఉన్న సమయంలో తలెత్తిన సంక్షోభం మరింత ముదరకుండా ఉండాలంటే ఆయన రాష్ట్రంలో ఉండటం అత్యవసరమైంది. ఈ పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ఆయన వెంటనే స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఒక బలమైన రాజకీయ కారణాన్ని సమకూర్చింది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి స్వరం వినిపించడం, కొంతమంది ఎమ్మెల్యేలతో ప్రత్యేక మంతనాలు సాగిస్తున్నారనే ప్రచారం తెరపైకి రావడం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. సరిగ్గా ఇదే సమయంలో వరంగల్ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి. మంత్రి వ్యాఖ్యలపై దాదాపు 20 మందికి పైగా శాసనసభ్యులు తిరుగుబాటు జెండా ఎగరేయడం, సీఎల్పీ వేదికగా మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో సంక్షోభం తారాస్థాయికి చేరింది. సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో లేకపోతే ఈ గ్రూపు రాజకీయాలు పార్టీ ఉనికికే చేటు తెచ్చే ప్రమాదం ఏర్పడింది.పర్యటన మధ్యలోనే ఆపేసి వస్తే రాష్ట్రంలో తిరుగుబాటుకు భయపడి రేవంత్ పర్యటన రద్దు చేసుకున్నారు అనే ప్రతిపక్షాల విమర్శలను కేంద్రం తీసుకున్న నిర్ణయం పూర్తిగా తుడిచిపెట్టేసింది. విదేశాంగ శాఖ క్లియరెన్స్ నిరాకరించడాన్ని సీఎంవో సమర్థవంతంగా తమ అనుకూల అంశంగా మలుచుకుంది. నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల కోసం వెళ్తున్న ముఖ్యమంత్రిని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందనే వాదనను తెరపైకి తెచ్చి ప్రజల్లో సానుభూతిని, తెలంగాణ హక్కుల పోరాట భావజాలాన్ని బలంగా వినిపించేందుకు రేవంత్‌కు వీలు చిక్కింది. ఇది ఆయన వైపు నుంచి బలమైన రాజకీయ రక్షణ కవచంగా మారింది.లండన్‌లో ఉన్న సమయంలోనే రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తన వ్యూహాలకు పదును పెట్టారు. అసంతృప్త నేతలను దారికి తెచ్చేందుకు, గ్రూపు తగాదాలకు చెక్ పెట్టేందుకు హైకమాండ్ సహకారంతో పూర్తి కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. ఒకవైపు సొంత పార్టీలో క్రమశిక్షణను పునరుద్ధరించడం, మరోవైపు కేంద్రంపై రాజకీయ దాడిని ఉధృతం చేయడం అనే ద్వంద్వ వ్యూహాన్ని రేవంత్ ఖరారు చేశారు. ఢిల్లీ లేదా రాష్ట్ర స్థాయిలో తన నాయకత్వానికి ఎదురులేదని నిరూపించుకునేందుకు ఈ పరిణామాలను ఒక అవకాశంగా మార్చుకున్నారు. అమెరికా పర్యటన యథావిధిగా కొనసాగి ఉంటే హైదరాబాద్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం మరింత విస్తరించి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారేది. ఆ రకంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అనేది రేవంత్ రెడ్డికి రాజకీయ నష్టం కలిగించకపోగా, తన అంతర్గత వ్యతిరేకులను కట్టడి చేసి ప్రభుత్వాన్ని, పార్టీని పూర్తి నియంత్రణలోకి తెచ్చుకోవడానికి మార్గాన్ని సుగమం చేసింది. కాలం కలసి రావడం అంటే ఇదే అనుకోవచ్చేమో.అలాగని ఈ వ్యవహారాన్ని నర్మగర్భంగా వదిలేసి, ఉపేక్షిస్తే వచ్చే నష్టం ఇంకా తీవ్రంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి ఉదారంగా ఉంటే.. పార్టీలో క్రమశిక్షణ పూర్తిగా తప్పుతుందనే సంకేతాలు వెళ్తాయి.

కొంగర కుర్దు భూములు రైతులకే దక్కాలి :కవిత



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా కొంగరకుర్దు – ఏ గ్రామ భూ బాధితులతో కలిసి తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం నిర్వహించారు.కవిత మాట్లాడుతూ కొంగరకుర్దు– ఏ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ భూ మాఫియా నడుస్తోంది. ఆ భూములు రైతులకే దక్కాలి. అధికార, ప్రతిపక్ష ముఖ్య నాయకులు వక్ఫ్ భూములు కొట్టేస్తున్నారు. నమస్తే తెలంగాణ, సాక్షిలో ఒక్క రోజు వార్తలు రాసి బీఆర్ఎస్ ముఖ్య నేత ఒత్తిడితో కబ్జా బాగోతాన్ని పక్కన పెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆర్గనైజ్డ్ గా భూ మాఫియా పెద్ద ఎత్తున భూములు కబ్జా పెడుతోందని అన్నారు.కొంగరకుర్దులో ఉన్న 580 ఎకరాల వక్ఫ్ భూమిలో ఇప్పటికే 150 ఎకరాలు భూ మాఫియా చెరలోకి వెళ్లిపోయింది. కొంగరకుర్దులోని సర్వే నంబర్లు 2 నుంచి 400 వరకు ఉన్న 580 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు చెందుతుందని 2007లోనే గెజిట్ ఇచ్చి 22ఏ లో చేర్చారు. 2022లో ఈ భూములపై మాఫియా కన్ను పడింది.. ఒక రైతు 58 ఎకరాల్లో పంటలు సాగు చేస్తే మూడు జేసీబీలతో ఆ పంటను ధ్వంసం చేసి లే అవుట్ చేశారు. బిహార్, ఉత్తర ప్రదేశ్ లో ఎంతటి దౌర్జన్య పరమైన రాజ్యం సాగుతుందో కొంగరకుర్దులో అంతే దౌర్జన్యం గా రైతులు సాగుచేసుకుంటున్న భూములు లాక్కున్నారు. భూ మాఫియా ఆగడాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా కనీసం కేసులు కూడా నమోదు చేయడం లేదు. కొంగరకుర్దు గ్రామంతో సంబంధం లేని వారి పేర్లతో ఓ ఆర్ సీ లు సృష్టించి వాటితో కోర్టుల్లో కేసులు వేసి అనుకూలంగా జడ్జిమెంట్ లు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటున్నారు. 2022 లో 22ఏ లో ఉన్న కొంగరకుర్దు భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి.. దానికి సంబంధించిన అన్ని రికార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ ఎన్ క్యూ వెంచర్స్ అనే సంస్థలు ఇక్కడ భారీ వెంచర్లు వేశాయి.. 2022 తర్వాత ఇక్కడ జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో లే అవుట్ పర్మిషన్ ఎలా ఇచ్చారు.. హెచ్ఎండీఏ కమిషనర్ ఏం చేస్తున్నారని అన్నారు,కొంగరకుర్దు రైతులను రెండు నిర్మాణ సంస్థలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి రూ.5 వేల కోట్ల విలువైన 580 ఎకరాల భూమిని కొట్టేస్తున్నారు.. బందిపోటు దొంగలు కూడా ఇలా పగటి పూట దొంగతనం చేయరు. నమస్తే తెలంగాణ లో ఒక్క రోజు ఈ భూ మాఫియాపై వార్త వచ్చింది.. అది ఒక ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడి వెంచర్ .. వెనుక మరో ముఖ్య నాయకుడు ఉన్నాడు.. తెల్లారి నుంచి ఆ పేపర్ ల ఒక్క ముక్క కూడా రాయలేదు. నర్సమ్మ అనే రైతు భూమికి లక్ష్మీ అనే పేరుతో ఓ ఆర్ సీ తెచ్చుకున్నారు.. ఇలాంటి అక్రమాలు ఎన్నో కొంగరకుర్దులో జరిగాయి.. వెంటనే ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి బీఆర్ఎస్ పాలనలో కొన్ని ఇండ్లే బంగారం అయ్యాయని నేను చెప్పిన దానికి ఈ కొంగరకుర్దు భూములు కూడా సాక్ష్యంగా నిలుస్తున్నాయి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

లోకల్ ఎన్నికలపై విజయ్ బ్యాక్ స్టెప్



చెన్నై: తమిళనాడు రాజకీయ వేదికపై విప్లవాత్మక మార్పులతో అధికారాన్ని కైవసం చేసుకుని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్, ప్రతిపక్షాలకు చిక్కని కొత్త వ్యూహానికి తెరలేపినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో త్వరలోనే జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించడానికి ప్రభుత్వం సుముఖంగా లేదనే వార్తలు కొద్దిరోజులుగా ప్రచారంలోకి వచ్చాయి. పంచాయతీ, మునిసిపాలిటీ స్థాయిల్లో ఇప్పుడే ఎన్నికలకు వెళ్తే పార్టీకి మైలేజ్ కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందనే అంచనాలతో ఎన్నికలను కనీసం ఒక ఏడాది పాటు వాయిదా వేయాలని సీఎం విజయ్ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృతమైన చర్చ జరుగుతోంది.ఈ వ్యూహాత్మక వెనుకంజ వెనుక ఉన్న అసలు కారణం.. టీవీకేకి క్షేత్రస్థాయిలో ఉన్న బలహీనమైన సంస్థాగత నిర్మాణమే . అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ స్టార్ పవర్, యువత ఓట్లు , కొత్త మార్పును కోరుకున్న ఓటర్ల మద్దతుతో టీవీకే ఘనవిజయం సాధించినప్పటికీ, గ్రామ స్థాయిలో క్రియాశీలక నాయకత్వం, బూత్ స్థాయి నెట్‌వర్క్ ఇంకా పూర్తిస్థాయిలో రూపుదిద్దుకోలేదు. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం అధినేత ఇమేజ్, రాష్ట్రస్థాయి అంశాలు సరిపోతాయి కానీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిగా క్షేత్రస్థాయి వ్యక్తిగత పరిచయాలు, బలమైన కార్యకర్తల జాలంపైనే ఆధారపడి ఉంటాయి. ఈ సమయంలో స్థానిక పోరుకు వెళ్తే గ్రామీణ స్థాయిలో ఉన్న క్యాడర్ లోపం బయటపడే అవకాశం ఉంది.మరోవైపు, పరాజయం పాలైనప్పటికీ ఇప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, గ్రామీణ స్థాయిలో బలమైన స్థానిక బూత్ కమిటీలు కలిగిన ప్రధాన ప్రతిపక్షం డీఎంకే ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోంది. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు జరిగితే, తమకున్న కేడర్ బలంతో డీఎంకే క్షేత్రస్థాయిలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఒకవేళ ప్రతిపక్ష డీఎంకే గనుక స్థానిక పోరులో పైచేయి సాధిస్తే, టీవీకే కేవలం తాత్కాలిక వేవ్ లేదా హైప్ మాత్రమే.. క్షేత్రస్థాయిలో వాళ్లకు ఎలాంటి పునాది లేదు అని విస్తృతంగా ప్రచారం చేసి విజయ్ ప్రభుత్వ ఇమేజ్‌ను మొదటికే మోసం చేసేలా కౌంటర్ ఇచ్చే ప్రమాదం ఉందని అధికార పక్షం భావిస్తోంది.ఈ ముప్పును ముందుగానే గ్రహించిన సీఎం విజయ్, ముందుగా రాబోయే అసెంబ్లీ ఉపఎన్నికలపై దృష్టి సారించి, స్థానిక సంస్థల పోరును ఏడాది పాటు పక్కన పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ లోపు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో టీవీకే కమిటీలను పటిష్టం చేసి, కొత్త రక్తాన్ని నింపి, శ్రేణులకు దిశానిర్దేశం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ స్థాయిల్లో డీఎంకేను ధీకొట్టేలా వ్యవస్థను నిర్మించుకున్న తర్వాతే బరిలోకి దిగడం సురక్షితమని, ఆలోపు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లో మరింత ఆదరణ పెంచుకోవాలని టీవీకే నాయకత్వం భావిస్తోంది. ఎన్నికలను వాయిదా వేసే యోచన వెనుక భయం కంటే రాజకీయ చాతుర్యమే ఎక్కువగా కనిపిస్తోందని అంటున్నారు. ప్రత్యర్థుల బలమైన ప్రాంతంలో తొందరపడి అడుగుపెట్టి దెబ్బతినడం కంటే, సమయం తీసుకుని సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకున్నాకే యుద్ధానికి వెళ్లడం విజయ్ రాజకీయ పరిణతికి నిదర్శనంగా మారింది.

అధికార పార్టీలకు మైలేజీ ఇస్తుందా

హైదరాబాద్, : ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్‌తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒకపని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎమ్, బీఆర్ఎస్‌లకు గ్రేటర్‌లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్‌కు ఐక్యతాపరంగా పెద్ద సవాలుగా మారనుంది.

పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్‌కు లిట్మస్ టెస్ట్‌గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్‌ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులను క్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉపఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

కూటమికి టిక్కెట్ల సవాల్!



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయం మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలు సమయం దగ్గర పడుతోంది. ఈ సారి ఎన్నికల బరిలో అధికార కూటమి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదు.. ఆయా పార్టీల మధ్య సమన్వయమే. సార్వత్రిక ఎన్నికల్లో లభించిన క్లీన్ స్వీప్ విజయం తర్వాత, క్షేత్రస్థాయిలో కూటమి గ్రాఫ్ బలంగా ఉంది. వైసీపీ రక్షణాత్మక ధోరణిలో ఉండటంతో, తాము గెలుపు గుర్రాలమనే ధీమా కూటమి నేతల్లో అత్యధికంగా ఉంది. ఫలితంగా, అసలు పోటీ ప్రతిపక్షంతో కాదని, టిక్కెట్ల కోసం తమలో తామే పోటీ పడాల్సి ఉంటుందని కూటమి అగ్రనాయకత్వానికి ముందే అర్థమైంది. కింది స్థాయి నేతలంతా తామంటే తామే పోటీ చేస్తామని ఎగబడుతుండటంతో సీట్ల పంపకం, సమన్వయం అనేది ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది.ఈ అంతర్గత పోటీని, అసమ్మతిని ముందే పసిగట్టిన కూటమి పెద్దలు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ మున్సిపల్ వార్డులు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేయాలనే దానిపై ఓ స్పష్టత తెచ్చేందుకు తెరవెనుక ప్రత్యేక సమన్వయ సమావేశాలు నిర్వహించారు. గత ఎన్నికల ఓట్ల శాతం, స్థానిక బలాబలాలు , ఇరు పార్టీల నేతల అంగీకారం ఆధారంగా ఒక స్థూల ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ చర్చలు ప్రాథమికంగా ఒక కొలిక్కి రావడంతోనే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఏ ఒక్క స్థానంలో కూడా ఓట్ల చీలిక రాకుండా, పరస్పరం సహకరించుకునేలా కింది స్థాయి క్యాడర్‌ను మానసికంగా సిద్ధం చేస్తున్నారు.మరోవైపు, జనసేన పార్టీలో ఈ ఎన్నికల కోసం

ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా కూటమి సమన్వయంపై గట్టి సంకేతాలే ఇచ్చారు. కూటమి శ్రేణుల మధ్య ఐక్యత మిస్ కాకూడదని, సీట్ల సర్దుబాటులో ఒకరికొకరు గౌరవం ఇచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, గత ఐదేళ్లుగా పార్టీ కోసం నిలబడి, జెండా మోసి కష్టపడిన నిజమైన జనసైనికులకు ఈ స్థానిక ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించేలా జనసేన అధిష్టానం ఇప్పటికే అంతర్గతంగా సమాచార సేరణ పూర్తి చేసింది. పార్టీ గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల జాబితాను సిద్ధం చేసి, చంద్రబాబుతో సీట్ల సర్దుబాటు చర్చలకు పక్కా వ్యూహంతో సిద్ధమైంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వార్డుల స్థాయిలో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, క్షేత్రస్థాయి నేతల్లో ఆశావహుల సంఖ్య వేలల్లో ఉంది. సీటు దక్కని పక్షంలో తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దిగే ప్రమాదం కూడా లేకపోలేదు.

కవితా పోటీల్లో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గ్లోబల్లీ యునైటెడ్ టీచర్స్ (గా'ఉజు) సాహిత్య విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొని ప్రశంసా పత్రాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా అభినందించింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా తమలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీస్తూ రాష్ట్రస్థాయి వేదికలపై ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు విద్యార్థులలో ఆలోచనా పరిధిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొంటూ కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు.అనంతరం లిటరరీ సమన్వయకర్త డా. పి. కిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులలోని సాహిత్య అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడానికి కళాశాల నిరంతరం కృషి చేస్తుందన్నారు. గురజాడ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశంసా పత్రాలు సాధించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు.తెలుగు అధ్యాపకుడు ఎ. కపిల్ మాట్లాడుతూ.. నూతన ఒరవడిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చక్కని భావాలతో కవితలు రాసి ప్రతిభ చాటారని పేర్

కవిత ఓటు ఎవరికి చేటు!



హైదరాబాద్, : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం? ఎవరికి నష్టం? అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా? అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది.. ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.

రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరొకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది

కాంగ్రెస్ పార్టీలో గ్రేటర్ కలవరం!



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అంత సులువు కాదు. అధికారంలో ఉన్నారన్న మాటే కానీ గ్రేటర్ ఎన్నికలపై కొంత ఆందోళన కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అనేక అంశాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లోనూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ కు ఒక్క శాసనసభ నియోజకవర్గంలోనూ గెలవలేదు. తర్వాత జరిగిన రెండు ఉప ఎన్నికల్లో మాత్రం గెలిచి హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం లభించినట్లయింది. అయితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు మాత్రం అంత సులువు కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగర అభివృద్ధి కంటే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలపై దృష్టి పెట్టిందన్న విమర్శలున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, కానీ కాంగ్రెస్ హయాంలో కొంత హైదరాబాద్ లో అభివృద్ధి వెనకబడి ఉందని అంటున్నారు. రియల్ ఎస్టేట్ కూడా పెద్దగా ముందుకు పోవడం లేదు. అనేక ఇళ్లు కొనుగోలు చేయకుండా మూలన పడి ఉన్నాయి. ఇదే సమయంలో రహదారులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయి. వర్షం కురిస్తే చాలు మ్యాన్ హోల్స్ లో పడి మృతులు కూడా ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నారు. అలాగే మంచినీటి సరఫరా కూడా వేసవిలో సక్రమంగా అందకపోవడంతో నగరవాసులు ఒకింత అసంతృప్తితో ఉన్నారంటున్నారు

మరొకవైపు హైడ్రా అంశం కూడా కీలకంగా మారింది. హైడ్రా అధికారులు ఆక్రమణలు కూల్చివేయడంతో అనేక మంది తమ నివాసాలను కోల్పోయారు. హైడ్రా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, సర్వేలు చేయడం వంటివి కూడా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలున్నాయన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉండటం, కాంగ్రెస్ ఏ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలను సాధిస్తుందన్న ప్రశ్నలు సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. బీజేపీ హిందుత్వ నినాదంతో వెళుతుండటం, మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ సన్నిహిత్వంపై ప్రశ్నిస్తుండటం కూడా కాంగ్రెస్ ను కొంత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు కలవరానికి గురి చేస్తున్నాయని చెప్పక తప్పదు.

'ప్రతిపక్షాలు విచ్ఛిన్నకర రాజకీయాలు మానుకోండి'

రాజన్న సిరిసిల్ల: రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలపై ఒక్క రూపాయి పన్నుల భారం వేయకుండా ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని పరుగులు తీయిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి "ఛలో సిరిసిల్ల" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ?రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గడిచిన 33 నెలలుగా తెలంగాణలో ప్రజాపాలన సాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం రైతాంగం, చేనేత-కార్మికులు, విద్యార్థుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.?ప్రతిపక్షాల కుళ్ళు రాజకీయం: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి విచ్ఛిన్నకర విధానాలను అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వర్షాలు పడకపోయినా, ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడినా, సంక్షేమ పథకాలపై కోర్టు స్టే వచ్చినా సంతోషపడే నీచమైన రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్ ది అని విమర్శించారు.వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు అందరూ కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాల్సి ఉండగా, ప్రతిపక్షాలు దానిపై కూడా చవకబారు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రభుత్వం పూజలు చేస్తూ పాజిటివ్‌గా ముందుకు వెళ్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం నెగిటివ్ ఆలోచనలతో ఉన్నాయని పేర్కొన్నారు.?ప్రతిపక్షాలకు జ్ఞానోదయం కలిగించేలా, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ముఖ్యమంత్రి సిరిసిల్ల వేదిక నుంచే ఒక బలమైన సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు. సీఎం రాకతో బీఆర్ఎస్ పార్టీలో భవిష్యత్తు ఆందోళన స్పష్టంగా కనిపిస్తోందన్నారు.?పన్నుల భారం లేకుండా సంక్షేమ ఫలాలు:విద్యుత్ ఛార్జీలు కానీ, ఇతర ఏ విధమైన పన్నుల భారం ప్రజలపై వేయకుండానే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. ??విధ్వంసకర రాజకీయాలు స్వస్తి చెప్పి, బాధ్యతగల ప్రతిపక్షంగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తమ ప్రవర్తనను మార్చుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ "ఛలో సిరిసిల్ల" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడించారు.

కాంగ్రెస్ మైండ్ గేమ్ లో గులాబీ దళం



నల్గోండ, : వంద కాదు, ఐదువందలు కాదు.. ఏకంగా వెయ్యి రోజుల కాంగ్రెస్ మార్క్ పాలనపై అసెంబ్లీ సాక్షిగా 'ఛార్జ్‌షీట్' దాఖలు చేసి, రేవంత్ ప్రభుత్వాన్ని కడిగిపారేద్దామని గులాబీ బాస్‌లు పక్కా స్కెచ్ వేశారు. నల్ల చొక్కాలు తొడిగి, చేతిలో ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ గేటు ముందు కేటీఆర్, హరీశ్‌రావులు దిగిన సీన్ చూసి.. ఇక ఈ వర్షాకాల సమావేశాల్లో 'హైవోల్టేజ్ డ్రామా' ఖాయం, కాంగ్రెస్ వికెట్ పడిపోవడం తథ్యం అని ప్రతిపక్ష శ్రేణులు తెగ మురిసిపోయాయి. తీరా కట్ చేస్తే.. అసలు కథ వేరేలా మారింది!ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల బాకీల గురించి గళమెత్తాల్సిన చోట.. 'తాతా మధు' నోటి దురద పుణ్యమా అని కథ మొత్తం రివర్స్ తిరిగింది. పోలీసులతో తోపులాటలో ఆవేశం ఆపుకోలేక ఎమ్మెల్సీ గారు విసిరిన ఒక్క మాటతో.. కాంగ్రెస్‌కి బిగ్ ఆఫర్ దొరికినట్లయింది. "దళిత స్పీకర్‌ను అవమానిస్తారా?" అంటూ హస్తం నేతలు సెంటిమెంట్ కార్డు తీసి జనం మీదికి వదిలారు. ఇక అంతే! సభలో స్పీకర్ గారు కన్నీళ్లు పెట్టుకోవడం, కాంగ్రెస్ నేతలు 'దళిత ఆత్మగౌరవం' అంటూ రచ్చ చేయడం.. దీంతో బీఆర్ఎస్ తెచ్చిన 'వెయ్యి రోజుల వైఫల్యాల' అజెండా గాల్లో కలిసిపోయింది. ప్రభుత్వాన్ని కార్నర్ చేయాల్సిన గులాబీ నేతలు, చివరికి తమ నేత నోటిజారుడుకు సఫాయిలు చెప్పుకోవాల్సిన దయనీయ స్థితికి పడిపోయారు.రెండో రోజు సీన్ ఇంకా రసవత్తరంగా మారింది. అర్ధరాత్రి అరెస్టులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు డిమాండ్లు.. ఇలా సీన్ మొత్తం బీఆర్ఎస్ నేతలకు ఊపిరాడకుండా చేసింది. ఇక సీఎం రేవంత్‌పై కేటీఆర్ గారు పెంచిన "డోస్" ఏమైనా వర్కవుట్ అయిందా అంటే.. అదీ లేదు! ప్రత్యర్థిని దెబ్బకొట్టబోయి తామే మరింత ఆవేశపడి, కాంగ్రెస్ నేతల చేతికి మరో ఆయుధాన్ని అందించారు.మరోవైపు, షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల వివాదం బీఆర్ఎస్‌కు పక్కా "గోల్డెన్ ఛాన్స్". దాన్ని పట్టుకుని జనాల్లో సానుభూతి పిండుకోవాల్సిన చోట.. కేటీఆర్ కంపెనీ ఆవేశంలో ఊగిపోయి ఆ అవకాశాన్ని నీళ్లపాలు చేసుకుంది.మొత్తానికి 'ఛార్జ్‌షీట్' పట్టుకుని కాంగ్రెస్‌ను కడిగేద్దామని వచ్చిన బీఆర్ఎస్.. చివరకు స్టేషన్ల చుట్టూ, కేసుల చుట్టూ తిరిగే పరిస్థితి తెచ్చుకుంది. ప్రత్యర్థిని ఆవేశంలో ముంచి తప్పు చేయించడంలో కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అయితే.. ఉన్న అవకాశాలను వదిలేసుకుని గులాబీ దళం భలే 'సెల్ఫ్‌గోల్' వేసుకుందంటూ రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు!

సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తున్న రియల్ ఎస్టేట్



హైదరాబాద్, : ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ కు హైదరాబాద్ నగరం ఆతిథ్యమిచ్చి సరికొత్త రికార్డు సృష్టించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సు భారతదేశంలో జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2026 సెప్టెంబర్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్ సహా ప్రపంచవ్యాప్తంగా 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, డెవలపర్లు , గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హాజరయ్యారు.ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే ఊహించని మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలు , అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రాప్‌టెక్ , డీప్‌టెక్, సుస్థిర పర్యావరణ అభివృద్ధి వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం కాకుండా.. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు ప్రధాన విభాగాలు ఒకే వేదికపై కొలువుదీరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ చారిత్రాత్మక వేదికపై నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా ఛైర్మన్ సుమంత్ రెడ్డి ప్రస్తుతం భారతదేశానికి చెందిన డెవలపర్లు, రియల్టీ నిపుణులు ,మౌలిక వసతుల ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంటున్నాయని అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఐఆర్ఈసీ సదస్సు భారతీయ రియల్ ఎస్టేట్ సత్వర పురోగతిని, మన దేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటిచెప్పేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ఎఖీఇఅ 2026 ఛైర్ శైలేందర్ సింగ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సరికొత్త ఆవిష్కరణలు, అంతర్జాతీయ పెట్టుబడులతో భారతదేశాన్ని అనుసంధానించే అత్యుత్తమ గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు విజయవంతంగా ముగియడంతో అంతర్జాతీయ మ్యాప్‌లో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు మరోస్థాయికి చేరడమే కాకుండా, రాబోయే రోజుల్లో భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోకి, ముఖ్యంగా తెలంగాణ ఇన్‌ఫ్రా విభాగానికి వందలాది కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పారేందుకు మార్గం సుగమమైందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఫ్యూచర్ సిటీకి సిక్స్ లైన్స్ రోడ్



హైదరాబాద్, :భారత్ ఫ్యూచర్ సిటీకి కీలకమైన రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఓఆర్ఆర్ రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ నుంచి ఆమన్‌గల్లు వరకు 41.5 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రహదారిని నిర్మిస్తున్నారు. రెండు విడతల్లో చేపడుతున్న ప్రాజెక్టుకు మొత్తం రూ.4,621 కోట్ల వ్యయం చేస్తున్నారు. భవిష్యత్‌లో మరో నాలుగు లైన్ల విస్తరణకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. మెట్రో లేదా రైల్వే కారిడార్ కోసం 20 మీటర్ల స్థలాన్ని రిజర్వు చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఫ్యూచర్ సిటీకి రవాణా, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీకి రాజమార్గం రెడీ అవుతోంది. రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రేడియల్ రోడ్డు-1లో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మార్గమధ్యంలో ఉన్న చిన్నచిన్న కొండలను తొలగిస్తూ రహదారి నిర్మాణానికి అవసరమైన మట్టిపనులు చేపడుతున్నారు. అవసరమైన చోట్ల వంతెనల నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ నుంచి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఆమన్‌గల్లు వరకు 41.5 కిలోమీటర్ల పొడవున ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మించే ఈ మార్గం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందుతోంది.ప్రస్తుతం ఆరు లైన్ల రహదారిని నిర్మించనుండగా.. భవిష్యత్తులో మరో నాలుగు లైన్లను విస్తరించేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన భూసేకరణ చేపడుతున్నారు. ఈ రహదారి పూర్తయితే ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య అనుసంధానం బలోపేతం కావడంతో పాటు ఫ్యూచర్ సిటీకి వేగవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయి.ప్రాజెక్టును రెండు విడతల్లో చేపడుతున్నారు. తొలివిడతలో రావిర్యాల నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తున్నారు. కొంగర్‌ఖుర్డ్, ఫెరోజ్‌గూడ, కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట్ ప్రాంతాల మీదుగా ఈ మార్గం సాగుతుంది. తొలి విడత నిర్మాణానికి రూ.1,911 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. రెండో విడతలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్లు వరకు 22.3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించనున్నారు. కుర్మిద్ద, కడ్తాల్, ఆకుతోటపల్లి, ఆమన్‌గల్లు ప్రాంతాల మీదుగా ఈ మార్గం సాగుతుంది. రెండో విడత కోసం రూ.2,710 కోట్ల వ్యయం చేయనున్నారు. రెండు విడతల పనులను రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్అండ్‌టీ సంస్థలు చేపడుతున్నాయి.రహదారి మధ్యలో భవిష్యత్తులో మెట్రో లేదా రైల్వే కారిడార్ ఏర్పాటు చేసేందుకు 20 మీటర్ల స్థలాన్ని ప్రత్యేకంగా రిజర్వు చేయడం ప్రాజెక్టులో మరో కీలక అంశం. దీంతో భవిష్యత్‌లో ప్రజా రవాణా వ్యవస్థను ఈ కారిడార్‌తో అనుసంధానించేందుకు అవకాశం ఉంటుంది.

పొంగులేటి పై చర్యలకు సిద్ధమేనా?



హైదరాబాద్, : హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతలు చేపట్టిన ఆందోళన చర్చనీయాంశమైంది. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన ఈడీ విచారణపై ఆరా తీస్తామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున ఈడీ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించారు. రెండేళ్ల క్రితం జరిగిన సోదాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు తమకు చెప్పాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు.సోమవారం ఉదయం ఈడీ కార్యాలయం బయట బీఆర్ఎస్ నేతలు బైఠాయించి నినాదాలు చేస్తుండటంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొని పోలీసుల తీరుపై వాగ్వాదానికి దిగారు. అయితే, ఆ తర్వాత పోలీసుల అనుమతితో ఒక ప్రతినిధి బృందం ఈడీ అధికారులను కలిసే అవకాశం కల్పించారు. అయినా హడావుడి కోసం రోడ్డుపై బైఠాయించి ధర్నాచేసారు. కాంగ్రెస్ మంత్రులకు ఒక రకమైన న్యాయం, ప్రతిపక్ష నేతలకు మరో రకమైన న్యాయం జరుగుతోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ లో విమర్శళు చేశారు.చట్టబద్ధంగా నడిచే కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరులో జోక్యం చేసుకునే హక్కు ఏ రాజకీయ పార్టీకి ఉండదు. దర్యాప్తు ఏ దశలో ఉందనే అంశాలను బహిర్గతం చేయాల్సిన బాధ్యత ఈడీకి ఉండదు. కానీ, కేవలం రాజకీయంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో, తాము చెప్పినట్టుగానే దర్యాప్తు సంస్థలు పనిచేయాలని బీఆర్ఎస్ నేతలు ఒత్తిడి తెస్తుండటం విచిత్రంగా ఉందన్న వాదన వినిపిస్తోంది. ఒకవైపు సొంత పార్టీ నేతలు ఎదుర్కొంటున్న కేసుల విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలను తప్పుపట్టిన గులాబీ నేతలు, ఇప్పుడు ఇతర పార్టీల నేతల విషయంలో తామే జ్యుడీషియరీగా మారిపోయి తీర్పులు చెప్పాలని చూస్తున్నారని అంటున్నారు.

అధికారంలో లేకున్నా తగ్గని జోరు.. బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు

హైదరాబాద్, సెప్గెంబర్ 29 :తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ.16.4 కోట్ల విరాళాలు అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెరగడం గమనార్హం.సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తల నుంచి భారీగా విరాళాలు అందుతాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా ఇంకా బలంగానే ఉందని సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో బీఆర్ఎస్‌కు నిధులు పెరగడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.టీడీపీకి అత్యధికంగా ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి విరాళం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం (టీడీపీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)లకు అందిన విరాళాలు గత ఆర్థిక సంవత్సరంలో తగ్గుముఖం పట్టాయి.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2026' సేల్

అమెజాన్ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన అతిపెద్ద ఫెస్టివల్ షేపింగ్ ఈవెంట్ అయిన 'గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2026' తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది అక్టోబర్ 8వ తేదీ నుంచి ఈ భారీ పండుగ సేల్ ప్రారంభం కానుంది. స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ అప్లయన్సెస్, కిరాణా సరుకులు వంటి అనేక రకాల విభాగాలలో భారీ తగ్గింపులతో పాటు అద్భుతమైన ఆఫర్‌లను కస్టమర్లు పొందవచ్చు. ఈ సేల్‌లో ఎస్‌బీఐ క్రెడిట్, డెబిట్ కార్డులు అలాగే అర్హత కలిగిన ఈఎంఐ లావాదేవీలపై కస్టమర్లకు ఇన్‌స్టంట్‌గా 10 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. ప్రైమ్ మెంబర్లకు సెలెక్ట్ ఆఫర్లపై అదనంగా మరో 10 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు ప్రయోజనం ఉంటుందని కంపెనీ వెల్లడించింది.

దీనితో పాటు కొత్త ప్రొడక్ట్ లాంచ్‌లు, ఎక్స్‌క్లూజ్ ఆఫర్లు, నో కాస్ట్ ఈఎంఐ వంటి ఆకర్షణీయమైన డీల్స్ కూడా అందుబాటులో ఉండనున్నాయి. పండుగ సీజన్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అమెజాన్ తన లాజిస్టిక్స్, డెలివరీ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా మరింత విస్తరించింది. భారతదేశం అంతటా కొత్తగా 20 ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, 6 సార్ట్ సెంటర్లు, 150 లాస్ట్-మైల్ డెలివరీ స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా.. సుమారు 400 నగరాల్లో తన ఆపరేషన్స్ నెట్‌వర్క్ ద్వారా 1,60,000 కంటే ఎక్కువ సీజనల్ ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం ఈ ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లో 17 లక్షలకు పైగా సెల్లర్లు ఉండగా, గడిచిన ఒక్క సంవత్సరంలోనే కొత్తగా 3 లక్షలకు పైగా విక్రేతలు ఈ నెట్‌వర్క్‌లో చేరారు. దీనిద్వారా దేశంలోని ప్రతీ కస్టమర్ కు అతి తక్కువ ధరలకే బెస్ట్ ప్రొడక్ట్స్ అందించేందుకు సన్నాహాలు చేసింది. బ్లాక్‌బస్టర్ డీల్స్, టాప్ 100 డీల్స్, మెగా డీల్స్, రాత్రి 8 గంటల స్పెషల్ డీల్స్ వంటి ఆఫర్ల ద్వారా వినియోగదారులు ఏడాదిలోనే అత్యంత తక్కువ ధరలకు వస్తువులను కొనుగోలు చేసే అవకాశం ఉంది. 'బై మోర్ సేవ్ మోర్', ఎక్స్ఛేంజ్ మేళా, సంపుల్ మానియా వంటి ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉంటాయి.

అంతేకాకుండా, దీపావళి నాటికి 'అమెజాన్ నౌ' సేవలను జలంధర్, తిరుపతి, వరంగల్, ధార్వాడ్, వెల్లూరు వంటి నాన్-మెట్రో నగరాలతో సహా మొత్తం 100 నగరాలకు విస్తరించనున్నట్లు కంపెనీ పేర్కొంది. దీనిద్వారా వినియోగదారులు నిత్యవసరాలు, తాజా పండ్లు, కూరగాయలు, చిన్న గృహోపకరణాలను గంటల వ్యవధిలోనే వేగంగా డెలివరీ పొందవచ్చు. ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించేందుకు సర్వం సిద్ధమైంది.



బ్రిక్స్ దేశాల్లో భారతీయ వస్తువులకు భారీ డిమాండ్..



ప్రపంచంలోని పలు కీలక మార్కెట్లలో భారతీయ ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు తొలి ఐదు నెలల్లో చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి నాలుగు ప్రధాన బ్రిక్స్ దేశాలకు భారత్ చేసిన ఎగుమతులు 34 శాతం పెరిగి 19.9 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. భారత్ మొత్తం వస్తువుల ఎగుమతుల్లో ఈ నాలుగు దేశాల వాటా కూడా పెరిగింది. 2025-26 ఏప్రిల్-ఆగస్టు కాలంలో 8.1 శాతంగా ఉన్న వాటా.. 2026-27లో 9.2 శాతానికి చేరింది. ఇదే సమయంలో అన్ని బ్రిక్స్ దేశాలకు కలిపి భారత్ చేసిన ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 13 శాతం పెరిగి 34.5 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ విలువ 30.5 బిలియన్ డాలర్లుగా ఉంది. 2026 ఏప్రిల్-ఆగస్టు మధ్య భారత్ మొత్తం వస్తువుల ఎగుమతులు 215.91 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 17.85 శాతం అధికం. బ్రిక్స్ దేశాల్లో భారతీయ ఉత్పత్తులకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. 2026-27 ఏప్రిల్-ఆగస్టు కాలంలో చైనాకు భారత ఎగుమతులు 39 శాతం పెరిగి 9.6 బిలియన్ డాలర్లకు చేరాయి. అంటే నాలుగు ప్రధాన బ్రిక్స్ దేశాలకు భారత్ చేసిన మొత్తం ఎగుమతుల్లో మూడో వంతుకు పైగా చైనాకే వెళ్లినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య నిపుణుడు రాహుల్ పద్మనాభన్ అభిప్రాయం ప్రకారం, బ్రిక్స్ దేశాలు మార్కెట్ యాక్సెస్‌ను సులభతరం చేయడం, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం, డిజిటల్ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, స్థానిక కరెన్సీల వినియోగాన్ని పెంచడం వంటి చర్యల ద్వారా ఆర్థిక అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో కూడా ఈ అంశాలకు ప్రాధాన్యం లభించింది. వాణిజ్య ప్రక్రియలను సులభతరం చేయడం, కస్టమ్స్ సహకారం, గ్లోబల్ వాల్యూ చైన్లు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ వాణిజ్యం, సరిహద్దు దాటి చెల్లింపులు వంటి అంశాలపై దృష్టి పెట్టారు. భారతీయ ఉత్పత్తులకు డిమాండ్ కేవలం బ్రిక్స్ దేశాలకే పరిమితం కాలేదు. జపాన్‌కు భారత ఎగుమతులు 43 శాతం పెరిగి 3.43 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. భారత్ మొత్తం వస్తువుల ఎగుమతుల్లో ఈ నాలుగు దేశాల వాటా కూడా పెరిగింది. 2025-26 ఏప్రిల్-ఆగస్టు కాలంలో 8.1 శాతంగా ఉన్న వాటా.. 2026-27 లో 9.2 శాతానికి చేరింది. ఇదే సమయంలో అన్ని బ్రిక్స్ దేశాలకు కలిపి భారత్ చేసిన ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 13 శాతం పెరిగి 34.5 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ విలువ 30.5 బిలియన్ డాలర్లుగా ఉంది. 2026 ఏప్రిల్-ఆగస్టు మధ్య భారత్ మొత్తం వస్తువుల ఎగుమతులు 215.91 బిలియన్ డాలర్లకు చేరాయి. పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, అల్యూమినియం ఉత్పత్తులు ఇందులో కీలకంగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాకు భారత ఎగుమతులు 58 శాతం పెరిగి 4.82 బిలియన్ డాలర్లకు చేరాయి. బ్రెజిల్‌కు 13 శాతం వృద్ధితో 3.46బిలియన్ డాలర్లు, రష్యాకు 11శాతం వృద్ధితో 2.04 బిలియన్ డాలర్ల ఎగుమతులు నమోదయ్యాయి. ఇటలీకి భారత ఎగుమతులు 30 శాతం పెరిగి 3.92 బిలియన్ డాలర్లకు, దక్షిణ కొరియాకు ఎగుమతులు 22 శాతం పెరిగి 3.21 బిలియన్ డాలర్లకు చేరాయి. దక్షిణ కొరియాకు ఖనిజ ఉత్పత్తులు, ఇంధనం, ఎలక్ట్రానిక్స్, అల్యూమినియం, ఇనుము-ఉక్కు, రసాయనాల ఎగుమతుల్లో మంచి వృద్ధి నమోదైంది. భారతీయ ఉత్పత్తులకు బ్రిక్స్ దేశాలతో పాటు జపాన్, యూరప్ తదితర మార్కెట్లలోనూ డిమాండ్ పెరుగుతున్నట్లు తాజా ఎగుమతి గణాంకాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా చైనా, దక్షిణాఫ్రికా వంటి మార్కెట్లలో నమోదైన వృద్ధి భారత ఎగుమతి రంగానికి కీలకంగా మారింది.

నవరత్న కంపెనీకి రూ. 404 కోట్ల రైల్వే ప్రాజెక్ట్



నవరత్న హోదా కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు తూర్పు కోస్ట్ రైల్వే నుంచి భారీ ప్రాజెక్టు దక్కింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కంపెనీ సెప్టెంబర్ 19న ఎక్స్ఛేంజ్‌కు అధికారికంగా తెలియజేసింది. జీఎస్టీతో కలిపి ఈ కాంట్రాక్ట్ మొత్తం విలువ రూ. 404.88 కోట్లుగా ఉంది. ఈ ప్రాజెక్టు కింద నిరుగుండి-బారాంగ్, ఖుర్దా రోడ్ నుంచి విజయనగరం వరకు సుమారు 385 కిలోమీటర్ల మేర మూడో లైన్ నిర్మాణ పనులను కంపెనీ చేపట్టాల్సి ఉంటుంది. ఈ వర్క్ ఆర్డర్‌లో రోడ్‌బెడ్, చిన్న, పెద్ద వంతెనల నిర్మాణం, వంతెనల కింద రోడ్లు, బిల్డింగ్ పనులు, పర్మినెంట్ వే లింకింగ్, సబ్‌వేలతో పాటు ఇతర అనుబంధ పనులు ఉన్నాయి. ఈ మొత్తం నిర్మాణ పనులను కంపెనీ నిర్దిష్ట కాలపరిమితిలో అంటే 912 రోజుల్లోగా పూర్తి చేసివ్వాల్సి ఉంటుంది. ఈ కీలక పరిణామం నేపథ్యంలో సోమవారం ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేర్ల కదలికలపై ఇన్వెస్టర్ల దృష్టి నెలకొనే అవకాశం ఉంది. గత వారపు చివరి ట్రేడింగ్ రోజున ఈ రైల్వే స్టాక్ సుమారు 4 శాతానికి పైగా లాభపడి రూ. 210.30 వద్ద ముగిసింది. స్వల్పకాలికంగా చూస్తే, గత ఒక నెలలో ఈ షేరు ధర 6.64 శాతం క్షీణించగా, మూడు నెలల్లో 15 శాతం, ఆరు నెలల్లో 23 శాతం చొప్పున పడిపోయింది. అలాగే గత ఒక సంవత్సరంలో ఈ షేర్లను హోల్డ్ చేసిన ఇన్వెస్టర్లు దాదాపు 42 శాతం వరకు నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఇదే సమయంలో సెన్సెక్స్ ఇండెక్స్ 10.50 శాతం నష్టపోగా, ఈ స్టాక్ మరింత క్షీణతను చవిచూసింది. ప్రస్తుతం ఈ కంపెనీ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 400.90 వద్ద, కనిష్ట ధర రూ. 195.20 వద్ద నమోదైంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 42,847 కోట్లుగా ఉంది. గత రెండేళ్ల కాలంలో ఈ షేరు ధర 60 శాతం మేర పడిపోయినప్పటికీ, దీర్ఘకాలికంగా మాత్రం ఇన్వెస్టర్లకు అద్భుతమైన రాబడులను అందించింది. గత మూడేళ్లలో ఈ స్టాక్ 27 శాతం లాభాన్ని అందించగా, ఐదేళ్ల కాలంలో మాత్రం ఏకంగా 598 శాతం మేర భారీ లాభాలను పంచింది.

బంపర్ ఆఫర్.. ఒక్కో షేరుపై రూ. 160 డివిడెండ్..



మహారాష్ట్ర స్కూటర్స్ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు భారీ డివిడెండ్ అందించనుంది. కంపెనీ ఒక్కో షేరుపై రూ. 160 డివిడెండ్ ప్రకటించింది. ఈ ఏడాదిలో కంపెనీ రెండోసారి డివిడెండ్ చెల్లిస్తోంది. గత జూన్ నెలలో ఒక్కో షేరుపై రూ. 60 డివిడెండ్ అందించిన విషయం తెలిసిందే. డివిడెండ్ నిమిత్తం సెప్టెంబర్ 21వ తేదీని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. రికార్డు తేదీ నాటికి షేర్లు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు మాత్రమే ఈ డివిడెండ్ పొందడానికి అర్హులు. అయితే, ఎక్స్-డైరెక్ట్ లేదా రికార్డు తేదీ రోజున షేర్లు కొనుగోలు చేస్తే డివిడెండ్ వర్తించదు. డివిడెండ్ ప్రయోజనం పొందాలంటే రికార్డు తేదీకి కనీసం ఒక్క రోజు ముందే షేర్లు కొనుగోలు చేసి ఉండాలి. మహారాష్ట్ర స్కూటర్స్ షేర్ల పనితీరు విషయానికి వస్తే.. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ షేర్లు సుమారు 4 శాతం లాభపడి రూ. 13,788.75 వద్ద ముగిశాయి. గత ఒక నెల కాలంలో ఈ స్టాక్ సుమారు 3.86 శాతం వృద్ధిని నమోదు చేసింది.

అయితే, గత ఒక సంవత్సరంలో ఈ షేరు ధర దాదాపు 22 శాతం క్షీణించింది. ఇదే సమయంలో సెన్సెక్స్ సూచీ 10.50 శాతం పడిపోగా, ఈ స్టాక్ మరింత నష్టాలను చవిచూసింది. ఈ కంపెనీ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 18,400 వద్ద ఉండగా, కనిష్ట ధర రూ. 10,921 వద్ద ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు రూ. 15,701 కోట్లుగా నమోదైంది. స్వల్పకాలికంగా కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు ఈ స్టాక్ మంచి రాబడులనే అందించింది. గత రెండు సంవత్సరాలలో ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభం దక్కింది. అలాగే.. గత మూడు సంవత్సరాలలో ఈ స్టాక్ ధర ఏకంగా 81 శాతం మేర ఎగిసింది. ఇక ఐదేళ్ల కాలపరిమితిని పరిశీలిస్తే.. మహారాష్ట్ర స్కూటర్స్ ఇన్వెస్టర్లకు అద్భుతమైన ప్రతిఫలాన్ని అందిస్తూ సుమారు 209 శాతం వరకు భారీ రాబడిని ఇచ్చింది.

బ్యాంకుల డిపాజిట్లలో మందగమనం....



దేశీయ బ్యాంకింగ్ రంగంలో రుణ వృద్ధి వేగంగా పెరుగుతుండగా, డిపాజిట్ల సమీకరణ మాత్రం మందగిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్యాంకుల రుణ వృద్ధి 16.5 శాతానికి చేరిందని కేర్ ఎడ్జ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. గత ఎనిమిది త్రైమాసికాల్లో ఇదే అత్యధికమని తెలిపింది.

ఇదే సమయంలో డిపాజిట్ల వృద్ధి 11.3 శాతానికే పరిమితమైంది. దీంతో రుణాలు-డిపాజిట్ల వృద్ధి మధ్య అంతరం 512 బేసిస్ పాయింట్లకు చేరింది. కేర్ ఎడ్జ్ నివేదిక ప్రకారం.. 2026 జూన్ 30 నాటికి దేశీయ బ్యాంకుల మొత్తం రుణాలు రూ. 213.6 లక్షల కోట్లకు, డిపాజిట్లు రూ. 256.5 లక్షల కోట్లకు చేరాయి. రుణాల వేగవంతమైన వృద్ధి కారణంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లోన్-టు-డిపాజిట్ రేషియో (ఎల్‌డిఆర్) 83.3 శాతానికి పెరిగింది. సాధారణంగా జూన్ త్రైమాసికంలో ఈ నిష్పత్తి పెద్దగా పెరగకపోయినా.. ఈసారి రికార్డు స్థాయికి చేరడం బ్యాంకులపై నిధుల సమీకరణ ఒత్తిడి పెరుగుతున్న సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. రుణ వృద్ధిలో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలకు ఇచ్చిన రుణాలు కీలకంగా నిలిచాయి. అధిక బాండ్ రాబడుల కారణంగా ఎన్‌బిఎఫ్‌సిలు, పెద్ద కార్పొరేట్ సంస్థలు బాండ్ మార్కెట్‌కు బదులుగా బ్యాంకుల నుంచి నిధులు సమీకరించాయి. దీంతో ఎన్‌బిఎఫ్‌సిలకు బ్యాంకు రుణాలు 22.4 శాతం పెరిగి రూ. 25.3 లక్షల కోట్లకు చేరాయి. పరిశ్రమలకు ఇచ్చిన రుణాలు 15.5 శాతం, వ్యక్తిగత రుణాలు 12.7 శాతం వృద్ధి చెందాయి. అయితే ఈ రుణాల్లో కొత్త పెట్టుబడుల కంటే మూలధన పెట్టుబడులు, రోజువారీ నిర్వహణ అవసరాల వాటా ఎక్కువగా ఉన్నట్లు నివేదిక సూచిస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల రుణ వృద్ధి 17.3 శాతంగా ఉండగా.. ప్రయివేటు బ్యాంకుల్లో ఇది 14.8 శాతంగా నమోదైంది. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎల్‌డిఆర్ కూడా 79 శాతానికి చేరుకోవడంతో భవిష్యత్తులో రుణ విస్తరణకు అందుబాటులో ఉండే నిధులపై ఒత్తిడి పెరగవచ్చు.

వచ్చే వారం మార్కెట్‌లో ఐపీఓల సందడి



దేశీయ స్టాక్ మార్కెట్‌లో వచ్చే వారం సరికొత్త రికార్డులకు తెరలేవనుంది. ప్రైమరీ మార్కెట్ వేదికగా ఏకంగా 19 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు రెడీ అవుతున్నాయి. వీటి ద్వారా మొత్తం సుమారు రూ.4,169 కోట్ల నిధులను సమీకరించాలని కంపెనీలు ప్రణాళికలు రచించాయి. ఇందులో 6 ప్రధాన మెయిన్‌బోర్డ్ కంపెనీలు కాగా, మిగిలిన 13 ఎస్ఎమ్ఈ (ఎస్ఎమ్ఈ) విభాగం నుంచి రాబోతున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి 28 మధ్య ఈ ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. వచ్చే వారం రాబోయే నిధుల్లో సింహభాగం మెయిన్‌బోర్డ్ ఐపీఓలకే సమకూరనుంది. మొత్తం రూ.3,825 కోట్లను ఈ ఆరు సంస్థలు సేకరించనున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్: హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్స్ సపోర్ట్ వస్తున్న ఈ కంపెనీ వచ్చే వారంలో అతిపెద్ద ఇష్యూగా నిలవనుంది. సెప్టెంబర్ 23న ప్రారంభమై 25న ముగిసే ఈ ఆఫరింగ్ ద్వారా రూ.2,100 కోట్లను సమీకరించనున్నారు. ప్రైస్ బ్యాండ్ రూ.343- రూ.362గా నిర్ణయించారు. ఇది పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ రూపంలోనే వస్తోంది. సెప్టెంబర్ 30న షేర్లు లిస్ట్ కానున్నాయి. వర్మోరా గ్రానిటో: సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు రూ.708 కోట్ల ఐపీఓ అందుబాటులో ఉంటుంది. ప్రైస్ బ్యాండ్ రూ.140-రూ.148. ఇందులో రూ.320 కోట్ల ఫ్రెష్ షేర్లు, కట్సురా ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన రూ.388 కోట్ల విలువైన ఓఎఫ్ఎస్ (ఆఈఎ) ఉన్నాయి. ఏ-వన్ స్టీల్స్ ఇండియా: ఇంటిగ్రేటెడ్ స్టీల్ తయారీ సంస్థ అయిన ఈ కంపెనీ రూ.405 కోట్ల లక్ష్యంతో సెప్టెంబర్ 24న ఐపీఓను ప్రారంభించనుంది. ఒక్కో షేరు ధర శ్రేణి రూ.385 - రూ.405గా నిర్ణయించారు. ఆర్మీ ఇన్ఫోటెక్: సెప్టెంబర్ 23-25 మధ్య రూ.300 కోట్ల నిధుల సమీకరణకు రానుంది. ధర రూ.350- రూ375 ఉంటుందని అంచనా. స్వస్తిక ఇన్‌ఫ్రా ఁ అడ్రాయిట్ ఇండస్ట్రీస్: ఇన్‌ఫ్రా ఈపీసీ సొల్యూషన్స్ సంస్థ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లతో (ధర రూ.175- రూ.185), అడ్రాయిట్ ఇండస్ట్రీస్ రూ.151 కోట్లతో (ధర 126- రూ.134) సెప్టెంబర్ 23న రంగంలోకి దిగుతున్నాయి. మరోవైపు చిన్న తరహా పరిశ్రమల (ఎంఓఇ) విభాగంలో కూడా భారీ రద్దీ నెలకొంది. సెప్టెంబర్ 21న వివేకానంద్ కాట్‌స్పిన్, ఎఫ్ఎక్స్ మల్టీటెక్, రోబోకిడ్జ్ ఎడ్యువెంచర్స్ ఐపీఓలు స్టార్ట్ కానున్నాయి. 22న హిమాలయ న్యూట్రావెడిక్స్, ఆనంద్ సీమ్‌లెస్ వస్తుండగా.. 23న కోర్‌ఇంటెగ్రా కన్సల్టింగ్, సాయి ఊర్జా ఇండో వెంచర్స్, పూజా లాజిస్టిక్స్, లిక్విడ్ డిజిటల్ ఇండియా, ఎస్‌కే ఆఫ్‌సెట్, యునైటెక్ ఫైబర్స్ బిడ్డింగ్‌కు రానున్నాయి. పేశ్వా వీట్ (సెప్టెంబర్ 24), బెంచ్‌మార్క్ ఇన్ఫోటెక్ (సెప్టెంబర్ 25)ల ద్వారా ఈ జాబితా మరింత విస్తరించనుంది. కొత్త ఐపీఓల రాకతో పాటు వచ్చే వారం మార్కెట్‌లో 12 లిస్టింగ్‌లు జరగనున్నాయి. దేశంలోనే అతిపెద్ద ఎక్స్ఛేంజ్ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఔఇ) లిస్టింగ్ అత్యంత కీలకంగా మారినప్పటికీ, గ్రే మార్కెట్ ప్రీమియం (ఉఓఖ) దాదాపు 3 శాతానికి పడిపోవడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇతర లిస్టింగ్‌లలో స్పెక్ట్రాఏ టెక్నాలజీస్ జీఎంపీ దాదాపు 38 శాతం, ఎస్ఎస్ రిటైల్ 34 శాతంతో బలంగా ట్రేడ్ అవుతుండగా, హీరో మోటార్స్ నెగెటివ్ జీఎంపీతో బలహీన సెంటిమెంట్‌ను సూచిస్తోంది.

అరటిపండు, ఖర్జూరంరెండిటిలో ఆరోగ్యానికి ఏది బెస్ట్?



ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు, జిమ్‌కు వెళ్లేవారు లేదా రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకునే వారు ఎక్కువగా ఎంచుకునే ఫలాలు అరటిపండ్లు, ఖర్జూరాలు. ఇవి కేవలం తీపిని మాత్రమే కాదు శరీరానికి అవసరమైన తక్షణ ఇంధనాన్ని కూడా అందిస్తాయి. అరటిపండులో కార్బోహైడ్రేట్లు, స్టార్చ్ రూపంలో ఉంటాయి. ఒక సాధారణ అరటిపండు ద్వారా 105 కేలరీల శక్తి అందుతుంది. ఇందులో పొటాషియం, విటమిన్ ః6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. మరోవైపు ఖర్జూరాలు చాలా కాన్సంట్రేటెడ్ శక్తి వనరులు. కేవలం 3 నుంచి 4 ఖర్జూరాలు తిన్నా దాదాపు 90 -120 కేలరీల శక్తి లభిస్తుంది. వీటిలో ఫైబర్, ఇనుము , మెగ్నీషియం మరియు నహజ చక్కెరలు నిండి ఉంటాయి.అరటిపండ్లు: వీటిలో ఉండే ఫైబర్ చక్కెర శోషణను కొద్దిగా నెమ్మదింపజేస్తుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తిని ఇవ్వడానికి ఇవి సహాయపడతాయి. సుదీర్ఘ నడక లేదా సాధారణ పనులకు ఇవి అనువైనవి. ఖర్జూరాలు: వీటిలో సహజ చక్కెరల శాతం ఎక్కువ. అందువల్ల ఇవి రక్తంలోకి వెంటనే కలిసిపోయి అత్యంత వేగంగా శక్తిని ఇస్తాయి. ఉపవాసం విడిచేటప్పుడు లేదా కఠినమైన వ్యాయామం తర్వాత కోలుకోవడానికి ఇవి బెస్ట్. షుగర్ లెవల్స్‌పై ప్రభావం: అరటిపండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచవు. వీటి గ్లైసెమిక్ సూచిక మితంగా ఉంటుంది. కానీ ఖర్జూరాలు తిన్నప్పుడు చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అయితే ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ ఈ ప్రభావాన్ని కొంతవరకు నియంత్రిస్తుంది. కండరాలకు.. గుండెకు: అరటిపండు కండరాల తిమ్మిర్లను నివారించడంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో దీనిలోని పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఖర్జూరం శరీరంలో రక్తం పెరగడానికి , కండరాల పునరుద్ధరణకు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో మెండుగా ఉంటాయి. మీరు ఎంచుకునే పండు మీ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. వ్యాయామానికి ముందు లేదా ఎక్కువ సేపు పనిచేసేటప్పుడు అరటిపండు ఎంచుకోండి. బాగా అలసిపోయినప్పుడు లేదా తీవ్రమైన వర్కవుట్ తర్వాత తక్షణ శక్తి కోసం ఖర్జూరాలు మేలు. అరటిపండు మరియు ఖర్జూరం రెండూ వాటికవే సాటిలేని శక్తి వనరులు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ఈ రెండింటినీ సమతుల్యంగా మీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు.

ఈ టైంలో పండ్లు తింటే.. రోగాలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించినట్లే..!



పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అందరికీ తెలుసు. అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగించుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అందరికీ తెలుసు.

అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగించుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ఆసక్తికరంగా, పండ్లు కూడా మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతాయి. అయితే పండ్లు ఏ సమయంలో తింటారు అనే దానిపై ఆరోగ్యానికి వాటి ప్రయోజనాలు అందే విధానం ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా పండ్లు తినే ముందు తగిన శ్రద్ధ చూపకపోతే లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. తరచుగా పండ్లు తినేటప్పుడు అందరూ చేసే పెద్ద తప్పు.. కడుపు నిండా భోజనం చేసిన తర్వాత పండ్లు తినడం. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. మీరు తినే ఆహారం జీర్ణం కావడానికి ఫైబర్ సహాయపడుతుంది.

కళ్లు చెప్పే సంగతులు..



మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏమీ కనిపించవు. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏమీ కనిపించవు. అందుకే కాలేయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. కాలేయం విష పదార్థాలను తొలగించడంలో, ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం దెబ్బతిన్నట్లయితే, తీవ్రమైన నమస్యలు తలెత్తవచ్చు. సాధారణంగా కాలేయం దెబ్బతినడానికి అనేక కారణాలు ఉన్నాయి. కాలేయ సమస్యల లక్షణాలు సాధారణంగా వెంటనే స్పష్టంగా కనిపించవు.

ఈ కూరగాయతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

మన వంటింట్లో తరచూ కనిపించే బీరకాయ కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు. అద్భుతమైన ఔషధ గని. ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పీచు పదార్థాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, ఫోలెట్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకాకుండా బీరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉటుంది. ఇందులో కేలరీల సంఖ్య కూడా తక్కువగా ఉంటుంది. తరచూ దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మధుమేహం నియంత్రణ: బీరకాయలో ఉండే కొన్ని ప్రత్యేక పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను నహజంగా నియంత్రించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 'నేతి బీరకాయ' డయాబెటిస్ రోగులకు ఇన్సులిన్ లాంటి మేలును చేకూరుస్తుంది.జీర్ణక్రియ, మలబద్ధకం: ఇందులో నీటి శాతం మరియు ఫైబర్ (పీచు) అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకంతో బాధపడేవారు బీరకాయను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది పొట్టలోని మలినాలను క్లీన్ చేసి గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్: బీరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు మరియు పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును



కరిగించుకోవాలనుకునే వారికి ఇది ఒక 'సూపర్ ఫుడ్'.
కంటి చూపు, గుండె ఆరోగ్యం: బీరకాయలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మ సౌందర్యం: రక్తశుద్ధి చేయడంలో బీరకాయ సహాయపడుతుంది. దీనివల్ల మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. లోపలి నుండి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. తక్కువ ధరలో లభించే ఈ బీరకాయను వారంలో కనీసం రెండు సార్లు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

డైరెక్ట్ ఓటీటీలోకి రాబోతున్న మృణాల్ ఠాకూర్ సస్పెన్స్ థ్రిల్లర్

మృణాల్ ఠాకూర్, హుమా ఖురేషి లీడ్ రోల్స్‌లో నటించిన క్రేజీ సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా 'పూజా మేరీ జాన్'. నవజ్యోతి గులాటీ, విషాషా అరవింద్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. ఇందులో విక్రమ్ చౌహాన్, విజయ్ రాజ్, చైతన్య వ్యాస్, రాజేష్ జైన్ వంటి టాలెంటెడ్ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. అయితే ఈ మూవీ షూటింగ్ పూర్తయి దాదాపు నాలుగేళ్లు కావస్తున్నా, వివిధ కారణాల వల్ల థియేటర్లలో విడుదల నోచుకోలేదు. మొత్తానికి నాలుగేళ్ల ఎదురుచూపులకు తెర పడింది.

ఈ సినిమాను మేకర్స్ డైరెక్ట్ డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకువస్తున్నారు. ఈ మేరకు తాజాగా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చేస్తూ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ5 వేదికగా అక్టోబర్ 2 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతున్నట్లు స్పష్టం చేశారు. "కొన్ని కథలు మీరు చూసే విషయాలనే అనుమానించేలా చేస్తాయి.. మరికొన్ని మీరు నమ్మే విషయాలను ప్రశ్నించేలా చేస్తాయి. కానీ ఈ కథ మాత్రం వాటి మధ్యలో ఉన్న ప్రతిదానినీ ప్రశ్నించేలా చేస్తుంది" అంటూ మేకర్స్ వదిలిన ఆసక్తికరమైన క్యాప్షన్, ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేస్తున్నాయి.



ఫొటోలు తీస్తే చెంప పగలగొట్టండి



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఫొటోగ్రాఫర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిగ్‌బాస్ 20 వీకెండ్ కా వార్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. కొందరు ఫొటోగ్రాఫర్లు హీరోయిన్లను, నటీనటులను అత్యంత అసభ్యకర రీతిలో వెనక నుంచి ఫొటోలు తీయడాన్ని తప్పుబట్టారు. ఇటీవల సయూ మంజ్రేకర్‌తో పాటు గతంలో నేహా ధూపియా కూడా ఇలాంటి వేధింపులనే ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఇటీవల తన మేనకోడలు నడుస్తుంటే కూడా అలాగే చేశారని మండిపడ్డారు. సెలబ్రిటీలు నడుస్తుంటే వెనక నుంచి ఫొటోలు తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వాళ్ల పరువు తీసే హక్కు ఎవరిచ్చారని? సల్మాన్ ప్రశ్నించారు. ఎక్కడైనా ఇలాంటి అనుభవాలు ఎదురైతే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే వెనక్కి తిరిగి చెంప పగలగొట్టాలని హీరోయిన్లకు సూచించారు. ఎవరో మీ ఇంట్లోని తల్లులు, సోదరీమణుల ఫొటోలను ఇలాగే తీసి సోషల్ మీడియాలో పెడితే ఊరుకుంటారా అని మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా చాలామంది ఉపాధి పొందుతున్నప్పటికీ, కొందరు మాత్రం కేవలం లైకులు, డబ్బుల కోసం ఇతరులను తీవ్రంగా కించపరుస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇదే సమయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌పై కూడా సల్మాన్ స్పందించారు. తనను చూసి ముసలోడివి అయ్యావని చాలామంది ట్రోల్ చేస్తుంటారని, ప్రస్తుతం తనకు 60 ఏళ్లు అని స్పష్టం చేశారు. తాను ఎప్పటికీ 'మైనే ప్యార్ కియా' సినిమా నాటి కుర్రాడిలాగే ఉండలేనని, వయసు పెరగడం అనేది ప్రకృతి సహజమైన ప్రక్రియ అని అన్నారు. దీన్ని ఏదో పెద్ద నేరంగా చూస్తూ విమర్శించడం సరికాదని అన్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీసేలా ప్రవర్తించే వారిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ఆ మధురమైన క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను



హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'సిగ్మా' సినిమాతో కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇందులో టాలెంటెడ్ యంగ్ హీరో సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని 2026 అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈనేపథ్యంలో తాజాగా, ఓ ఈవెంట్‌లో పాల్గొన్న సందీప్ కిషన్ 'సిగ్మా' సినిమా ఎలా మొదలైందో కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను 'లియో' సినిమా పూజా కార్యక్రమానికి వెళ్లినప్పుడు లోకేష్ కనగరాజ్ తనను సెట్‌కు ఆహ్వానించారని తెలిపారు. అక్కడ విజయ్ తనను పిలిచి 'మానగరం'తో పాటు తన ఇతర సినిమాలు చూశానని, అవి చాలా నచ్చాయని చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు.

'ఇట్లు అర్జున' బ్యూటీపుల్ సినిమా...



డైరెక్టర్ వెంకీ కుడుముల నిర్మాతగా వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న చిత్రం 'ఇట్లు అర్జున'. ఈ సినిమాతో అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, డెబ్యూ దర్శకుడు మహేష్ ఉప్పల దర్శకత్వం వహిస్తున్నారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీజర్ రిలీజ్ లాంచ్ చేశారు. హీరో అనీష్ మాట్లాడుతూ,' ఈ కథని మహేష్ చాలా అద్భుతంగా చెప్పారు. అర్జున్ క్యారెక్టర్‌కి కనెక్ట్ అయిపోయాను. ఈ సినిమా మీకు గుర్తుండిపోతుంది. సినిమా చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది' అని చెప్పారు. నిర్మాత వెంకీ కుడుముల మాట్లాడుతూ,' ఇందులో అనీష్ పర్ఫార్మెన్స్ చూశాను.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com